

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

గురువారం 12 ఫిబ్రవరి 2026





అధ్వాన్న రహదారులు

# ఎన్నాళ్లీ.. అవస్థ

అడుగడుగునా గుంతలు..

- అడుగడుగునా గుంతలు..
- వాహనదారులకు తిప్పలు
- గత ప్రభుత్వం నిర్లక్ష్యం..
- టీడీపీ ప్రభుత్వంలోనూ అలసత్వం
- గుంతలు కూడా పూడ్చలేని దైన్యపరిస్థితి

**చిట్టమూరు మేజర్ న్యూస్** కొత్తగుంట,పల్లంపర్తి వయా మల్లాం తీర ప్రాంత గ్రామాల ప్రధాన రహదారి మీద ప్రయాణం దుర్భరం.అర కిలోమీటరు కైనా అరగంట ప్రయాణం తప్పనిసరి.ఈ రోడ్డు మీద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలలో పలువురు మృతి చెందగా,శాశ్వత అంగవైకల్యంతో నేటికీ కొందరు ఇబ్బందులు పడుతున్నారు. అందిన సమాచారం మేరకు చిట్టమూరు,వాకాడు మండలాల తీర ప్రాంత గ్రామాల ప్రజలు నిత్యం కోట, నాయుడుపేట,తిరుపతి,నెల్లూరు ప్రయాణాలు సాగించే ప్రధాన రహదారి ఇది.నిత్యం వందలాది వాహనాలు తిరిగే ఈ రోడ్డు చాలా కాలంగా ఇట్లాగే ఉంది.బాలచంద్రారెడ్డి ఎస్టేట్ నుండి పల్లంపర్తి వరకు రోడ్డు అద్వానంగా ఉంది.అడుకో్క గుంతు చొప్పున రెండు అడుగుల లోతు గుంతల్లోప్రయాణం నరకంగా మారింది.మార్జిన్ మరింత ప్రమాదభరితంగా తయారయ్యింది. వాహనదారులు రాత్రి సమయాలలో గుంతలను గుర్తించలేక ప్రమాదాలకు గురవుతున్నామని,పలువురు ప్రమాదాల బారిన పడి మృతి చెందిన సంఘటనలు ఉన్నాయని పలువురు తెలిపారు.

మిగతా 5లో..



## ఐరాల ఎంపీడీఓ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్‌దే హవా..!

పైసలు ఇస్తేనే పైళ్లు కదిలేది.

రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి, కేంద్ర , రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ, విజిలెన్స్ శాఖ కమీషనర్‌లకు ఫిర్యాదులు

**ఐరాల, (మేజర్ న్యూస్)** చిత్తూరు జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికార్లు పర్యవేక్షణ లోపం అవలంభించడం కారణంగా ఐరాల మండల పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ దే హవా నడుస్తోందిని ఐరాల మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖలో విధులు నిర్వహిస్తున్న కొందరు పేరు చెప్పడానికి ఇష్టపడని అధికార్లు ఆరోపిస్తున్నారు. ఐరాల మండల కేంద్రంలో మండల ప్రజల సౌకర్యార్థం లక్షలు రూపాయలు ఖర్చు చేసి మండల పరిషత్ కార్యాలయం నిర్మించారు. అందులో ఒక మండల అభివృద్ధి అధికారి, ఒక సూపర్ డెంట్ , ఒక సీనీయర్ అసిస్టెంట్ ,ఒక జూనియర్ అసిస్టెంట్ , ఒక సిస్టం ఆఫరేటర్, ఒక అటెండర్, ఈవో అండ్ పి ఆర్డీ , పంచాయతీ కార్య దర్శులు విధులు నిర్వహిస్తుం టారు . నెలకు వేలాది రూపాయలు వేతనాలు తీసుకొన్నారు. అదేవిదంగా పంచాయ తీ రాజ్ శాఖ ఎఈ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రొగ్రాం ఆఫీసర్, జూని యర్ఇంజనీర్లు,

మిగతా 5లో..



8లో

## కల్పవృక్ష వాహనంపై రాజమన్నార్ అలంకారంలో శ్రీనివాసుడి రాజసం

## వైభవంగా శ్రీకాళహస్తీశ్వరస్వామి ధ్వజారోహణం



8లో



5లో..

సినీ ఫక్కీలో ఎర్రచందనం దుంగలు

## అక్రమ రవాణా

ట్రాక్టర్ ట్యాంకర్ లో రూ. 1.65 కోట్ల విలువైన ఎర్రచందనం దుంగలు72 స్వాధీనం



## మంత్రి లోకేష్ దృష్టికి నియోజకవర్గ సమస్యలు



**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో పలు సమస్యలను విద్యాశాఖ మంత్రి, పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబుతో చర్చించినట్లు ఎంఎల్ఏ డాక్టర్ పాశం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు మొదటి రోజులో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఛాంబర్ నందు మర్యాద పూర్వకంగా కలసి నియోజకవర్గంలో అపరిష్కృతంగా ఉన్న పలుసమస్యలపై చర్చించినట్లు తెలిపారు. పలు రహదారులు, గూడూరు పట్టణంలోని ఆర్ఓబి (రైల్ ఓవర్ బ్రిడ్జి), పంబలేరు వంతెన వద్ద అసంపూర్తి రహదారి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు.

## పోలిరెడ్డిగారి పల్లెలో జల్లికట్టు పోటీలు

**పాకాల, మేజర్‌న్యూస్:** పాకాల మండలం కే.వడ్డేపల్లి పంచాయతీ గారి పల్లెలో బుధవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో జల్లికట్టు దరహా పశువుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వీక్షించేందుకు పరిసర గ్రామాల నుంచి ప్రజలు యువత భారీగా తరలి వచ్చారు పశువులకు కొమ్ములకు కట్టిన పలకలను చేజికించుకునేందు యువత ఉత్సాహంగా పోటీపడ్డారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా సీఐ భద్రత ఏర్పాట్లు చేశారు.



## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు : తహసీల్దార్

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ భూములు ఆక్రమణకు ప్రయత్నించి నా కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ మధుసూదన్ రావు హెచ్చరించారు. బుధవారం సర్వే నెంబర్ 96లోని 98 ఎకరాల్లో ఆక్రమణకు గురైన స్థలాన్ని స్వాధీనం చేసుకున్నారు ప్రభుత్వ భూమిని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని విలువైన ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు ప్రజలు అధికారులు దృష్టికి తీసుకురావాలన్నారు ఈ కార్యక్రమంలో వీఆర్వో ఝాన్సీ వీఆర్ఏలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## నటరాజన్ కర్మక్రియలకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరు

**పాకాల, మేజర్‌న్యూస్:** పాకాల మండలం ఇరంగారి పల్లి పంచాయతీ శ్రీనివాస నగర్ కు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత శివకుమార్ తండ్రి నటరాజన్ ఇటీవల మృతి చెందారు. బుధవారం ఆ ఇంట జరిగిన దశ దిన కర్మ క్రియలకు చెవిరెడ్డి మోహిత్ రెడ్డి హాజరయ్యారు నటరాజన్ చిత్ర పటానికి నివాళు లు అర్పించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డితో పాటు నివాళులు అర్పించిన వారిలో పాకాల మండలం పార్టీ నేతలు, కార్యకర్తలు వున్నారు.



## వైసీపీ విజయానికి సమష్టిగా పనిచేస్తాం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీ విజయానికి సమిష్టిగా కృషి చేస్తామని జీడి నెల్లూరు యువత విభాగం అధ్యక్షుడు కామసాని కిషోర్, వైద్య విభాగం అధ్యక్షుడు కోలార్ ప్రకాష్, జిల్లా యువత విభాగం కార్యదర్శి కే, ధనరాజ్ స్పష్టం చేశారు. బుధవారం కొత్తపల్లి మిట్టలోని దీపిక కళ్యాణ మండపంలో జరిగిన నియోజకవర్గ విస్తృత సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కృపా లక్ష్మిని వారు సన్మానించారు.



## బకాయిలు విడుదల చేసే వరకు పోరాటం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ.1200కోట్లు ఇచ్చి చేతులు దులుపుకుంటే ఊరుకోమని, పెండింగ్‌లోని 5200 కోట్లు విడుదల చేసేంతవరకు పోరాటం చేస్తామని ఏఐఎస్ఎఫ్ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం ఎస్వీయూలో ఆ సంఘం నాయకులు నిరసన చేపట్టారు. ఏఐఎస్ఎఫ్ ఎస్వియు ఇన్చార్జి చిన్నా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రూ.6400కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సీఎం క్యాంప్ ఆఫీస్ ముట్టడికి అనేకసార్లు ప్రయత్నించామన్నారు. కానీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్‌కి కనీసం చీమకుట్టు లేకపోవడం బాధాకర మన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులకు కేవలం రూ.1200కోట్లు మాత్రమే ఇచ్చి మేము ఫీజు నంబర్స్ మెంట్ మొత్తం విడుదల చేసామని చెప్పుకోవడం వ్యతిరేకిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.1200కోట్లు ఇచ్చినంతమాత్రాన విద్యాశాఖ మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేయడం బాధాకరమన్నారు. పెండింగ్లో ఉన్న 5200 కోట్ల విడుదల చేసే వరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు వెంకటేశులు, బాలు, చంద్ర, హేమాద్రి పాల్గొన్నారు.

## ఎస్ఐని కలిసిన ఏఎంసి వైస్ చైర్మన్

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** పెళ్లకూరు మండలానికి నూతన ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన దార ఆదిలక్ష్మిని మండలంలోని తల్వాయిపాడు గ్రామానికి చెందిన తెదేపా నేత, నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ కిలారి గోపి స్థానిక స్టేషన్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. వారిని శాలువాతో సత్కరించి డైరీని బహుమతిగా అందించి హార్దిక శుభాకాంక్షలు తెలియచేసారు. మండలంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు. అలాగే మండలంలో వ్యవసాయ బోరుబావుల వద్ద విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ లు దొంగతనాలు చేస్తున్నారని ఎస్సై దృష్టికి తీసుకొచ్చారు. అదేవిధంగా ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట మోదం బాబు,కిలారి శ్రీనివాసులు పాల్గొన్నారు.



## శ్రీ తాతయ్యగుంట గంగమ్మ ఆలయ హుండీ లెక్కింపు

**తిరుపతి, మేజర్‌న్యూస్:**

శ్రీ తాతయ్యగుంట గంగమ్మ అమ్మవారిని రెండు నెలల పాటు భక్తులు దర్శించుకుని హుండీలో అమ్మవారికి కానుకలు సమర్పించారు. భక్తులు సమర్పించిన కానుకలను డబ్బులను బుధవారం ఆలయంలో సీసీ కెమెరాల నిఘాతో పాటు ఆలయ చైర్మన్ నైనార్ మహేష్ యాదవ్ పర్యవేక్షణలో పరకామణి సిబ్బంది లెక్కించారు. దేవాదాయ శాఖ కు చెందిన సూళ్లూరుపేట శ్రీ చెంగాలమ్మ దేవస్థానం సహాయ కమిషనర్ ప్రసన్న కుమారి ఆధ్వర్యంలో 60 రోజులకు గాను భక్తులు సమర్పించిన కానుకలు నగదును లెక్కించారు. 25,04079 నగదు,26 గ్రాముల 700 మిల్లీలా బంగారు, 478గ్రాముల వెండి భక్తులు కానుకల రూపంలో సమర్పించారు. ఈ ఉండి లెక్కింపులో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు సిబ్బందితో పాటు, ఈస్ట్ పోలీస్‌లు ఆలయ సిబ్బంది అమ్మవారి సేవకులు పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఏ.జయ కుమార్ తెలిపారు.

## బడ్జెట్ సమావేశాల్లో మంత్రి లోకేష్‌తో ఎమ్మెల్సీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సందర్భంగా మంత్రి నారా లోకేష్‌తో పలు అంశాలపై చర్చించినట్లు ఎంఎల్సి బల్లి కళ్యాణ్‌చక్రవర్తి తెలిపారు. బుధవారం ప్రారంభమైన సమావేశాల సందర్భంగా ముందుగా ఎన్డీయే కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సమావేశం అనంతరం మంత్రి నారా లోకేష్‌తో సమావేశమైన ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి పలు విద్యాశాఖ సమస్యలపై చర్చినట్లు తెలిపారు. పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు పేర్కొన్నారు.



## 14 నుంచి హెచ్ఎం అకౌంట్ పరీక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విజయవాడ సెయింట్ ఆంటోనీస్ హై స్కూల్ ఎన్టీఆర్ జిల్లాలోని ఈనెల 14, 15 రెండు రోజులపాటు ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రాష్ట్రంలో అన్ని జిల్లాల సభ్యులందరికీ హెచ్ఎమ్ అకౌంటు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు హాజరైే అభ్యర్థులు హాల్ టికెట్లు వెబ్సైట్లో అందుబాటులో ఉంచామన్నారు. అభ్యర్థులు తమ హాల్ టికెట్లను వెబ్సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు. ఇందుకోసం అభ్యర్థులు దరఖాస్తు నెంబరు పుట్టిన తేదీ దరఖాస్తులో నమోదు చేసిన మొబైల్ నెంబర్ ద్వారా పొందచ్చన్నారు. అర్హులైన అభ్యర్థులు హాల్ టికెట్తో పాటు నిర్దేశిత సమయానికి పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

## రాస్ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రాష్ట్రీయ సేవా సమితి (రాస్) మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్ ట్రస్ట్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని అంకమ నాయుడు మిట్ట గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్.వెంకటరత్నం, నాగరాజు ఆదేశాలతో రాస్ మహిళా పొదుపు సంఘాల కుటుంబ సభ్యుల సౌకర్యార్థం ఈ వైద్య శిబిర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం పశు వైద్యాధికారి డా.అనూష ఆధ్వర్యంలో ఈ వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. మొత్తం 62 పశువులకుగాను 33 దూడలకు పిడుదులు, గోమార్లు, బొటాక్స్ మందులను స్ప్రే చేయడం జరిగింది. అలాగే 17 పశువులకు సాధారణ చికిత్సలు మరియు 12 గర్భకోశ చికిత్సలు అందించారు. ఈ వైద్యశిబిరం 18కుటుంబాలకు ఉపయోగపడింది. అంతకు ముందు ఏర్పాటు చేసిన సమావేశంలో పశువులకు తీసుకోవలసిన జాగ్రత్తలు చలికాలంలో వచ్చే సీజనల్ వ్యాధులకు సంబంధించిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. వీటితో పాటు అనారోగ్య పశువులకు ఉచితంగా మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాస్ అధికారులు రవి, అన్నలగన్, రామానుజులు, శంకరయ్య, స్వాతి, ఇందుమతి పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రికి పీసీ. రాయులు సత్కారం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్‌జీని ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, సౌత్ సెంట్రల్ జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడు, ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాల మంత్రిత్వ శాఖ సభ్యుడు డాక్టర్ పీసీ.రాయులు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. మూడేళ్లపాటు హిందీ సలాహ్కార్ కమిటీ సభ్యుడిగా నామినేట్ అయిన సందర్భంగా డాక్టర్ పీసీ.రాయులు మంత్రిని కలిసి సత్కరించి కృతజ్ఞతులు తెలిపారు. భారత ప్రభుత్వ భాషా విధానానికి అనుగుణంగా మంత్రిత్వ శాఖ అన్ని అధికారిక సమాచార ప్రసారాలు, కార్యకలాపాలలో హిందీని సమర్థవంతంగా అమలు చేసి ప్రోత్సహించేందుకు నిబద్ధతతో కృషి చేస్తానని ఈ సందర్భంగా డాక్టర్ పీసీ. రాయులు హామీ ఇచ్చారు. పరిపాలనలో హిందీ వాడకాన్ని బలోపేతం చేయడంలో సేవ చేసేందుకు, దోహదపడే అవకాశాన్ని ఇచ్చినందుకు ఆయన మంత్రిత్వ శాఖకు ధన్యవాదాలు తెలియజేశారు.

## తిరుమూరులో పొలం పిలుస్తుంది



**వాకాడు మేజర్ న్యూస్:** మండలంలోని తిరుమూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం చేపట్టడం జరిగినది.సహాయ వ్యవసాయ సంచాలకులు నాగార్జున సాగర్ హాజరై వరి లో దోమ నివారణ చర్యలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఈ పంట రైతులకు అవగాహనా కల్పించచారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దీప మాట్లాడుతూ ఫార్మర్ రిజిస్ట్రేషన్, రైతులు తామే క్రాప బుకింగ్ చేసుకోవడం, వంటి వాటిపై అవగాహన కల్పించారు.తిరుమూరు గ్రామ వ్యవసాయ సహాయకులు వెంకట సుబ్బయ్య మరియు ఇతర సిబ్బంది, నాయకులు కుంచం దయాకర్ రైతులు పాల్గొన్నారు.

## ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధుల విడుదల పట్ల హర్షం

**– మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన తెలుగు యువత**



**తిరుపతి మేజర్ న్యూస్:** లో పెండింగ్ లో ఉన్న 1200 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ నిధులను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విడుదల విడుదల చేయడాన్ని హర్షిస్తూ తెలుగు యువత తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ ఆధ్వర్యంలో బుధవారం తిరుపతిలో విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి కొట్టే హేమంత్ రాయల్ తో పాటు టిఎన్ఎస్ఎఫ్ నేతలు పాలాభిషేకం చేశారు. అనంతరం మీడియాతో హేమంత్ రాయుల్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకు 98% హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. ఫీజు రీయంబర్స్మెంట్ నిధులు విడుదల చేయడం పట్ల పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కలిగిందని చెప్పారు. గత వైసిపి పాలనలో ఫీజు బకాయిల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించి విద్యార్థులను చదువుకు దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నారా లోకేష్ ఇచ్చిన మాట ప్రకారం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులు తల్లిదండ్రులు కళాశాల యాజమాన్యాలకు ఊరట కలిగించడంతోపాటు తమ ఆనందాన్ని వెలబుచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షులు వెంకటేష్, గంగాధర్,మధు, జస్వంత్, జ్ఞానేశ్,లోకేష్, గోపి, చంటి, శీను, సాయి, అరవింద్ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నేటి ఆధునిక ప్రపంచంలో విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని దుర్గాప్రసాద్ అన్నారు. అలిపిరి సిఐ రామ్ కిషోర్ ఆదేశాల మేరకు వరదరాజ నగర్‌లోని నారాయణ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సైబర్ నేరాల పట్ల సాంకేతికను అందిపుచ్చుకొని జాగ్రత్తలు ఉండాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ వంటి అలవాట్లు జీవితాలను నాశనం చేస్తాయని, విద్యార్థులు వీటి బారిన పడకుండా చదువుపై దృష్టి సారించాలని కోరారు. మత్తు పదార్థాల రవాణా లేదా వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఆన్‌లైన్ మోసాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు, ఓటిపిలు షేర్ చేయవద్దని హెచ్చరించారు. ఒకవేళ సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## ఘనంగా ముగిసిన సాంస్కృతిక మహోత్సవం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ప్రథమ అఖిలభారత సంస్కృత విద్యార్థుల సంస్కృతిక యువ మహోత్సవం బుధవారం ఘనంగా ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్వీయూ రెక్టర్ ప్రొఫెసర్ సిహెచ్ అప్పారావు విచ్చేసి కళలు విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసే సాధనని, ప్రతి విద్యార్థి తనలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి దాన్ని అనుసరించి ముందుకు సాగాలని సూచించారు. భారతీయ స్థాయిలో ఇటువంటి చక్కటి యువ మహోత్సవం ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఈ సందర్భంగా నిర్వాహకులను విజేతులకు అభినందన తెలిపారు. విసి ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ సంస్కృత అధ్యాపనంతో పాటు విద్యార్థుల్లో ఉన్న కళా కౌశలాలను అన్ని వెలికితీస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. విశ్వవిద్యాలయం తరఫున వేమ భూపాల కళాపరిషత్ ద్వారా అఖిల భారతీయ స్థాయిలో సాంస్కృతిక యవమహోత్సవం నిర్వహించి సంగీత, నాట్య, సాహిత్యాలలో ఔన్నత్యాన్ని తెలియజేసే చక్కటి అవకాశం విద్యార్థులకు ఈ పోటీలు తెలియజేశాయన్నారు.




పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు.

**ఎన్ ఎస్ యు ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం :** అఖిల భారతీయ నాటిక ప్రదర్శనలో పాల్గొని అన్ని విభాగాలలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం విద్యార్థులు ప్రథవ స్థానంలో నిలిచి ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసం చేసుకున్నారు. ఇందులో ఉత్తమ అభినేత్రిగా విశ్వవిద్యాలయం విద్యార్థి జమున సోనోవాల్, ఉత్తమ అభినేతగా అనిరుద్ధ శ్రీధరన్ అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డా.లీనా చంద్ర, డా.ధర్మదాసన్, డా.హన్స ప్రభాకర్ రవిదాస్, డా. ఆదర్శ ఎం.ఏ, డా.నారాయణ నంబూదిరి, అకడమిక్ డీన్ ప్రొ.రజనీకాంత్ శుక్ల, ప్రోక్టర్ ప్రొ.సి.రంగనాథన్, స్టూడెంట్స్ వెల్ఫేర్డీన్ ప్రొ.ఎస్.దక్షిణామూర్తి శర్మ, విశ్వవిద్యాలయం విజిలెన్స్ ఆఫీసర్ ప్రొ.సత్యనారాయణ ఆచార్య పాల్గొన్నారు.

## ఖండనఖండఖాద్యంపై వర్క్ షాప్ ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో శ్రీహర్షునిచే రచించిన ఖండనఖండ ఖాద్యం రెండవ భాగంపై పది రోజులు పాటు నిర్వహించే అంతర్జాతీయ వర్క్ షాప్ రమారంజన్ ముఖర్జీ ఆడిటోరియంలో బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కంచి కామకోటి పీఠాధితులు శ్రీశ్రీ జగద్గురు శ్రీమద్ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి ఆన్లైన్ మాధ్యమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా స్వామివారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఈ గ్రంథాన్ని భక్తిశ్రద్ధలతో అధ్యయనం చేయాలని, శాస్త్ర సంరక్షణకు అందరూ ముందుకు వెళ్లాలని సూచించారు. విసి ప్రొ.జి.యస్.ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ పరమాచార్య గురుకులం ప్రారంభమైన నుండి విశ్వవిద్యాలయం అధునాతన మేధో సంభాషణకు స్వర్గధామంగా మారిందని నొక్కి వక్కాణించారు. శాస్త్రాధ్యయనం అత్యంత శాస్త్రీయ పద్ధతిలో భోధించడం జరుగుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ శ్రద్ధతో ఖండనఖండఖాద్యం గ్రంథాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. అనంతరం “ఖండన ఖండ ఖాద్య – ద్యుమణి” అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ రచన మునుపటి వర్క్‌షాప్‌లో పాల్గొన్న వారి సమిష్టి పండిత ఫలితాన్ని సూచిస్తుంది. ఇది ప్రథభాగంలో చర్చించబడిన ప్రాథమిక అంశాలపై సమగ్ర వ్యాఖ్యానంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల డైరెక్టర్ ప్రొ.కె.గణపతి, దేశంలోని ప్రముఖ విద్యాసంస్థలు, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల నుండి స్థిరపడిన వేదాంతాది శాస్త్ర ప్రొఫెసర్లు, సాంప్రదాయ విద్వాంస్లు డాక్టోరల్ పండితులు పాల్గొన్నారు.

## జాతీయ సదస్సులో సెమినార్ పుస్తకావిష్కరణ



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం మరియు బ్లాక్ బక్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో, ప్రధాన మంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ ఆర్థిక సహకారంతో “క్రోమాటోగ్రఫీ మరియు స్పెక్ట్రోస్కోపీని ఉపయోగించి ఔషధ సమ్మేళనాల విశ్లేషణ” అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిఎంకె ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు హాజురయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.బి. ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, డిగ్రీ విద్యార్థులకు సంప్రదాయ మరియు సాంకేతిక నైపుణ్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే కళాశాల లక్ష్యమని తెలిపారు. క్రోమాటోగ్రఫీ పద్ధతి ద్వారా మిశ్రమాల్లోని వివిధ పదార్థాలను వేరు చేయవచ్చని, స్పెక్ట్రోస్కోపీ ద్వారా పదార్థాల రసాయన నిర్మాణాన్ని విశ్లేషించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన పి.ఎం.కే చైర్మన్ డా. సురేష్ బాబు, కుప్పం మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్, రాష్ట్ర వన్యకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ వేణుగోపాల్ చేతుల మీదుగా సెమినార్ సావనీర్ (పుస్తకం)ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పి.ఎం.ఉషా కోఆర్డినేటర్ వి. నారాయణ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ డా. సి. రాజ్యలక్ష్మి, డా. మాధవి, నమ్రత, డా. ఏ. చంద్రబాబు, పద్మావతి దేవి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలోని వివిధ కళాశాలల నుండి వచ్చిన అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేశారు.

## కూటమి పార్టీల పాలకులు డైవర్షన్ పాలిటిక్స్ పాల్పడుతున్నారు : ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు భూమన



**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్ :** కూటమి పార్టీల పాలకులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరుమల లడ్డూ విషయం లోను డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతున్నట్లు ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. బుధవారం మండలంలోని 49 కొత్తపల్లిమిట్ట దీపికా కళ్యాణ మండపం లోనీ జీడీ నెల్లూరు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ కళాత్తూర్ కృపా లక్ష్మి, మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ వార్డు కమిటీ విస్తృత సాయి సమావేశం జరిగింది.ఈ సందర్భంగా భూమన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన అనుకూల మీడియా జగన్మోహన్ రెడ్డి పై ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నట్టు చెప్పారు. అధికార కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తమ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న పోరాటాలను ఎదుర్కొనే దమ్ము లేక కూటమి పార్టీల పాలకులు డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతున్నట్లు ఆరోపించారు.. ఇందులో భాగంగానే పవిత్రమైన తిరుమల లడ్డులో జంతువుల కొవ్వు కలిసిందని అసత్యపు ప్రచారా లకు తెరదీశారని ఆయన ధ్వజమెత్తారు. 10 రోజుల క్రితం తిరుమల లడ్డు ప్రసాదంలో ఎలాంటి జంతువుల కొవ్వు లేదని సిట్ నివేదిక ఇచ్చినప్పటికీ, కొంత మంది తమ అనుకూల మీడియా ద్వారా పదేపదే అసత్యపు ప్రచారం నిర్వహిస్తున్నారని తెలిపారు. రోజు రోజుకి ప్రజల్లో ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత ఏర్పడుతోందని, ఈ నేపథ్యంలో ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేరువయ్యేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో నియోజకవర్గ అబ్జర్వర్ పృథ్వి రెడ్డి, చిత్తూరు మాజీపార్లమెంట్ సభ్యులు రెడ్డప్ప,చల్ల రాజశేఖర్, ఉమ్మడి చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షుడు గురవారెడ్డి, విజయ్ బాబు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సామ్రాజ్, కుప్పయ్య, జనార్దన్ ఆరు మండలాల ఎంపీపీలు, మండల పార్టీ అధ్యక్షులు,సర్పంచ్ లు, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి విజయానికి సమష్టిగా పనిచేస్తాం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి పార్టీ విజయానికి సమిష్టిగా కృషి చేస్తామని జీడి నెల్లూరు యువత విభాగం అధ్యక్షుడు కామసాని కిషోర్, వైద్య విభాగం అధ్యక్షుడు కోలార్ ప్రకాష్ , జిల్లా యువత విభాగం కార్యదర్శి కే, ధనరాజ్ స్పష్టం చేశారు. బుధవారం కొత్తపల్లి మిట్ట లోని దీపిక కళ్యాణ మండపంలో జరిగిన నియోజకవర్గ విస్తృత సమావేశంలో వారు మాట్లాడారు. అనంతరం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కృపా లక్ష్మిని వారు సన్మానించారు.

# తిరుపతి జిల్లా పర్యాటక రంగంలో మరో ముందడుగు

## ఎస్.వి.పురంలో 5 స్టార్ రిసార్ట్ ప్రాజెక్టుకు సంస్థల అప్పగింత

### జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్ వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా వడమాలపేట మండలం ఎస్.వి.పురం గ్రామ పరిధిలో పర్యాటక రంగ అభివృద్ధికి మరో కీలక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టబడింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పర్యాటక ప్రోత్సాహక విధానాలు, పెట్టుబడులకు అనుకూల వాతావరణం నేపథ్యంలో ఒడిశాకు చెందిన ఎం/ఎస్ బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ ఎల్‌ఎల్‌పీ సంస్థ ఆధ్వర్యంలో సుమారు 12.70 ఎకరాల్లో 5స్టార్ డీలక్స్ రిసార్ట్ నిర్మాణం చేపడుతున్నారు. సుమారు రూ.150 నుండి రూ.200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ రిసార్ట్‌లో డీలక్స్ గదులు, సూట్స్, కాటేజీలు, విల్లాలు కలిపి మొత్తం 149 గదులు ఏర్పాటు చేయనున్నారు. ఆల్‌డే డైనింగ్, స్పెషాలిటీ రెస్టారెంట్లు, బ్యాంక్వెట్ కాన్ఫరెన్స్ హాళ్లు, స్పా వెల్‌నెస్ సదుపాయాలు, ఇండోర్ అవుట్‌డోర్ వినోద కార్యకలాపాలు వంటి ఆధునిక వసతులు అందుబాటులోకి రానున్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా సుమారు 250 మందికి, పరోక్షంగా సుమారు 100మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. బుధవారం ఆంధ్రప్రదేశ్ టూరిజం రీజినల్ డైరెక్టర్, తిరుపతి హబ్, డా.ఆర్.రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక సాంస్కృతిక శాఖ అధికారి ఎం.జనార్ధన్ రెడ్డి ఎం/ఎస్ బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ ఎల్‌ఎల్‌పీ సంస్థ అధీకృత ప్రతినిధి ప్రదీప్త కుమార్ మొహపాత్ర స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి భూసరి హద్దులను నిర్ధారించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ సమక్షంలో భూమి స్వాధీనం అప్పగింతకు సంబంధించిన ప్రక్రియలు పూర్తి చేసి హ్యాండోవర్ ధృవీకరణ పత్రంపై సంతకాలు నిర్వహించారు. ఆ ధృవీకరణ పత్రాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సంస్థ ప్రతినిధికి అందజేశారు. కలెక్టర్ డా. ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ తిరుపతి వంటి ప్రముఖ పుణ్యక్షేత్రానికి అంతర్జాతీయ ప్రమాణాల పర్యాటక వసతులు అవసరమని, ఇలాంటి ప్రాజెక్టులు దేశీయ, విదేశీ పర్యాటకులను మరింత ఆకర్షిస్తాయని తెలిపారు. ఈ రిసార్ట్ నిర్మాణం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. అవసరమైన అన్ని అనుమతులు సమన్వయంతో అందించి ప్రాజెక్టు పనులను త్వరితగతిన ప్రారంభించి నిర్ణీత గడువులో పూర్తిచేయాలని సంస్థ ప్రతినిధులకు సూచించారు. పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా జిల్లాను రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. సంస్థ ప్రతినిధి ప్రదీప్తకుమార్ మొహపాత్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పర్యాటక విధానాలు పెట్టుబడులకు అనుకూల వాతావరణం తమ సంస్థను ఆకర్షించాయన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సులో ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న తరువాత తిరుపతిలో ఈ ప్రాజెక్టును చేపట్టామన్నారు. రెండు సంవత్సరాల్లో రిసార్ట్ నిర్మాణాన్ని పూర్తి చేసి అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. విదేశీ పర్యాటకులను ఆకర్షించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించి ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి తోడ్పడతామని చెప్పారు. ప్రాజెక్టు అమలుకు జిల్లా యంత్రాంగం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం రీజినల్ డైరెక్టర్, తిరుపతి హబ్, డా.ఆర్..రమణ ప్రసాద్, జిల్లా పర్యాటక సాంస్కృతిక శాఖ అధికారి ఎం.జనార్ధన్ రెడ్డి, ఎం/ఎస్ బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ ఎల్‌ఎల్‌పీ సంస్థ ప్రతినిధులు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## టీడీపీ నేత శ్రీనివాస్ నివాసానికి విచ్చేసిన టీటీడీ ఛైర్మన్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత జెబి శ్రీనివాస్ నివాసానికి ఆయన ఆహ్వానం మేరకు టిటిడి ఛైర్మన్ బిఆర్.నాయుడు బుధవారం ఉదయం ఇచ్చేశారు. జెబీ.శ్రీనివాస్ నివాసంలో టిటిడి ఛైర్మన్ బిఆర్.నాయుడు అల్పహారాన్ని స్వీకరించారు. టిటిడి ఛైర్మన్‌కు స్వాగతం పలికిన వారిలో జెబీ శ్రీనివాస్‌తో పాటు తిరుపతి కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు మాజీ ఛైర్మన్ పులిగోరు మురళీకృష్ణ రెడ్డి, శ్రీ తాతయ్యగుంట గంగమ్మగుడి ఛైర్మన్ నైనార్ మహేష్‌యాదవ్‌లు ఉన్నారు. బియర్ నాయుడు టిటిడి ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టినట్టు నుండి టీటీడీలో అనేక నూతన సంస్కరణలు తీసుకొచ్చారని, భక్తులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా బి ఆర్ నాయుడు నేతృత్వంలోని పాలకమండలి కృషి చేస్తోందని జెబీ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెబీ రమణ, సుబ్బయ్య, సుబ్బయ్యనాయుడు, ఎయిర్‌టెల్ విజయ్, రఘురాం, కాలేషా, గోపి, జగ్గా, రాఘవ, రాజేష్‌లు పాల్గొన్నారు. ఇటీవల తిరుమలలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలకు చెందిన దుకాణదారులపై తిరుమల టిటిడి విజిలెన్స్ అధికారుల దాడులు, వేధింపులు ఎక్కువయ్యాయని టిటిడి ఛైర్మన్‌కు జెబీ శ్రీనివాస్ వ్యాపారస్తుల తరపున ఫిర్యాదు చేయడం అందరికీ తెలిసిందే.

# శ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీలో ఔషధ మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి

### టీటీడీ జేఈఓ (వైద్యం, విద్య) డా.ఎ.శరత్



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీలో ఔషధ మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించామని టిటిడి జేఈఓ (వైద్యం,విద్య) డా.ఎ.శరత్ తెలిపారు. చంద్రగిరి మండలం శ్రీనివాస మంగాపురం సమీపంలోని శ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీని బుధవారం ఆయన పరిశీలించారు. జేఈఓ మాట్లాడుతూ ఎస్వీ ఆయుర్వేద వైద్యశాలకు అవసరమైన మందుల తయారీకి కావాల్సిన ఔషధ మొక్కల పెంపకంపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఇప్పటికే అందుబాటులో ఉన్న అత్యాధునిక యంత్రాల నిర్వహణ, సాంకేతిక సమస్యలతో నిలిచిపోయిన యంత్రాలకు తక్షణమే మరమ్మతులు, రోజువారీ వినియోగం, అత్యాధునిక యంత్రాల నిర్వహణకు అవసరమైన నిపుణలైన సిబ్బంది



నియామకం, ఇతర సిబ్బంది తదితర అంశాలపై సమగ్ర నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. ఫార్మసీలో ముడి సరుకులను ఆరు నెలల నుంచి ఏడాది వరకు నిల్వ ఉంచే విధంగా తగిన స్టోరేజ్ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మందుల తయారీ, ప్యాకింగ్, తయారీ ప్రక్రియ తదితర విభాగాలు క్రమబద్ధంగా ఉండేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. మందుల తయారీ గదుల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, సిబ్బందికి డ్రెస్ కోడ్ అమలు చేయాలని ఎస్వీ ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ డా. రేణు దీక్షిత్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీఈ టి.వి.సత్యనారాయణ, ఈఈ ప్రసాద్, శ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన ఈసిఆర్ కెపాసిటీ బిల్డింగ్ వర్క్ షాప్




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఐఐఎస్ఈఆర్ పుణే ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన నిర్వహించిన ఐఆర్ఐఎస్ఈ, ఈసిఆర్ కెపాసిటీ బిల్డింగ్ వర్క్‌షాప్ లెవల్ 1 పద్మావతి మహిళా వర్సిటీ ధృతి ఆడిటోరియంలో ముగిసింది. మొదటిరోజు కమ్యూనికేషన్స్, ఎడిటింగ్ కన్సల్టెంట్, ఎడ్యుకేటర్ అనిత నాగరాజున్ హాజరై ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ అండ్ ప్రెజెంటేషన్ స్కిల్స్" అంశంపై సెషన్లు నిర్వహించారు. ఇందులో ఇంటరాక్టివ్ పద్ధతులు వాస్తవ జీవిత ఉదాహరణల ద్వారా ప్రభావంతమైన ప్రెజెంటేషన్లు రూపొందించడం, సమర్థవంతంగా సమర్పించడంపై ప్రాయోగిక అవగాహన కల్పించారు. రెండవ రోజు వైన్ కోవేట్ బయోసొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు, సీఈఓ డా. మిలింద్ చౌధరి బిల్డ్ యువర్ కంపెనీ ఎహెడ్ ఆన్ స్టార్ట్ అప్ సొల్యూషన్ అనే అంశంపై ప్రాయోగిక సెషన్ నిర్వహించారు. పరిశోధన సమస్యలను వ్యాపార అవకాశాలుగా ఎలా మలచుకోవాలో ప్రత్యక్ష అనుభవం ద్వారా వివరించారు. మూడో రోజు వినూత్న బోధన విధానాలు కెరియర్ అవకాశాలుపై డా.మాన్వా దివాకర్ జోషి సమగ్రంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా వర్సిటీ బిసి ప్రొఫెసర్ మీ ఉమ, రిజిస్టర్ ప్రొఫెసర్ ఆర్ ఉష పాల్గొని పరిశోధకులతో ప్రత్యక్షంగా సంభాషించి, ఇటువంటి కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాలు పరిశోధన నాణ్యత, ఆవిష్కరణ సామర్థ్యం కెరీర్ సిద్ధతను పెంపొందించడంలో ఎంత ముఖ్యమో వివరించారు. నేటి పోటీ ప్రపంచంలో కమ్యూనికేషన్, ఔత్సాహికత బోధనా నైపుణ్యాలు ఎంత అవసరమో ప్రస్తావించారు. వర్క్‌షాప్‌లో కమ్యూనికేషన్ శిక్షణ, కమ్యూనికేషన్ శిక్షణ, ఔత్సాహిక అవగాహన, వినూత్న బోధనా విధానాలు కెరీర్ మార్గదర్శకతను సమగ్రంగా అందించింది. పాల్గొనేవారి నుంచి మంచి స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎన్. జాన్ సుష్మా, ప్రొఫెసర్ టి.శోభారాణి వారి బృందం పాల్గొన్నారు.

## మాస్టర్ ప్లాన్ రోడ్డు పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** బాలాజీ కాలనీ – చెర్లోపల్లి రోడ్డు నుండి ఎస్వి యూనివర్సిటీ పక్కగా జూపార్కు రోడ్డులోకి వెళ్లేలా ఏర్పాటు చేయనున్న మాస్టర్ ప్లాన్ రోడ్డును నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. బుధవారం సాయంత్రం మునిసిపల్, తుడా, ఎస్వీయు అధికారులతో కలసి ఈ మాస్టర్ ప్లాన్ రోడ్డును పరిశీలించారు. ఎస్వీయు మీదుగా వెళ్లేలా రూపొందించిన మాస్టర్ ప్లాన్ రోడ్ల వలన విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉండనుండడంతో ప్రత్యామ్నాయంగా రోడ్డు ఏర్పాటు చేసేందుకు పరిశీలన చేశామని కమిషనర్ తెలిపారు. ముఖ్యంగా ప్రజలకు, విద్యార్థులకు ఎవరికీ ఇబ్బంది లేకుండా బాలాజీ కాలనీ – చెర్లోపల్లి రోడ్డు ఫ్లైఓవర్ నుండి ఎస్వీయు, ఎన్‌సిసి నగర్ పక్కగా అలిపిరి కి చేరే విధంగా రోడ్డు ఏర్పాటు చేసేలా ప్లాన్ సిద్ధం చేయనున్నామని తెలిపారు. కమిషనర్ వెంట ఎస్వీయు వి.సి.నరసింహ రావు, రిజిస్ట్రార్ భూపతి, నగరపాలక సంస్థ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, డి.ఈ.రమణ, డిసిపీ ఖాన్, తుడా సీపీఓ దేవి కుమారి, ఏసీపి పార్వతి ప్రియ, సర్వేయర్ కోటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.



# తుడా అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్ష




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ కార్యక్రమాలపై తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి, తుడా వైస్ ఛైర్మన్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావుతో కలసి జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. బుధవారం సాయంత్రం తుడా సమావేశ మందిరంలో తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ తిరుపతి పరిధిలోని చెరువుల సుందరికరణ, తుడా టవర్స్, శెట్టిపల్లి అభివృద్ధి, జిల్లాలోని మాస్టర్ ప్లాన్ రోడ్డుల అభివృద్ధి గురించి సమీక్షించించారు. జిల్లా కలెక్టర్ మట్కాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి ఆదేశాల మేరకు తిరుపతి పట్టణంలో గల 20 చెరువుల అభివృద్ధి చేసి సుందరికరణ చేయాలని అన్నారు. అందులో పేరూరు చెరువు నుండి అవిలాల చెరువు వరకు సమరు 5 కిమీ పైపు లైను వేసి అభివృద్ధి చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలి తెలిపారు. జిల్లా నందు పలు మాస్టర్ ప్లాన్ రోడ్డులను, శెట్టిపల్లి అభివృద్ధి లో భాగంగా మాస్టర్ ప్లాన్ రోడ్డుల అభివృద్ధి త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. పట్టణ ప్రజలకు అందుబాటులోకి త్వరలో తుడా టవర్స్ నందు మొత్తం 12 అంతస్తులలో నిర్మాణం జరిగిందిన్నారు. కమర్షియల్ ప్లాట్లు అందులో 234 ప్లాట్లు ఉన్నాయని తెలిపారు. 2, 3,4 బెడ్ రూములు ఉన్నాయన్నారు. టవర్స్ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర ప్రసాద్, తుడా సెక్రటరీ శ్రీకాంత్ బాబు, తుడా ఎస్ఈ కె.రవీంద్రయ్య, తుడా చీఫ్ ప్లానింగ్ అధికారి దేవి కుమారి, తుడా భూసేకరణ అధికారి సుజన, ప్లానింగ్ అధికారులు, తుడా అధికారులు పాల్గొన్నారు.

# సినీ ఫక్కీలో ఎర్రచందనం దుంగలు అక్రమ రవాణా

## ట్రాక్టర్ ట్యాంకర్‌లో రూ. 1.65కోట్ల విలువైన ఎర్రచందనం దుంగలు 72 స్వాధీనం






**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం దుంగలను అక్రమ రవాణా రవాణా చేసిన ట్రాక్టర్ సీజ్ఇద్దరు అంతరాష్ట్ర ఎర్రచందన స్మగ్లర్స్ ఇద్దరు చిత్తూరు జిల్లా వాసులు అరెస్ట్. అన్నమయ్య జిల్లా, టి.సుండుపల్లి మండలం పించా ప్రాజెక్ట్ సమీపములో పించ ప్రాజెక్ట్ సమీపము వద్ద పెద్ద మొత్తంలో 72 దుంగలు, ఒక ట్రాక్టర్ స్వాదినం చేసుకొన్నారు టాస్క్ ఫోర్సు పోలీసులు,రెడ్ శాండల్ టాస్క్ ఫోర్సు హెడ్ ఎల్.సుబ్బారాయుడు సూచనలమేరకు ఎస్పి పీ.శ్రీనివాస్ పర్య వేక్షణలో ఏఎస్పి కులశేఖర్ మార్గదర్శకములో టాస్క్‌ఫోర్సు సిబ్బందికి రాబడిన సమాచారం మేరకు బుధవారం తెల్లవారి జామున అటవీ సిబ్బందితో కలసి అన్నమయ్య జిల్లా, టి.సుండుపల్లి మండలం పించా ప్రాజెక్ట్ సమీపములో అక్కడ ఒక ట్రాక్టర్ నిలపబడి వుండి సదరు ట్రాక్టర్ దగ్గర కొంత మంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తూ ఉండగా. అదిగమనించిన టాస్క్ ఫోర్సు పోలీసులు వారిని వెంబడించి నలుగురిని పట్టుకోగా మిగిలిన వారు పారిపోయారు. టాస్క్ ఫోర్సు పోలీసులు సదరు నేర స్థలం పరిశీలించి పట్టుబడిన నలుగురు వ్యక్తులు తెచ్చిన ట్రాక్టర్ ట్యాంకర్‌తో పాటు అందులో లోడ్ చేసిన 72ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నలుగురు ముద్దాయిలను విచారించగా ఇద్దరు తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లాకు చెందిన వారు, ఇద్దరు చిత్తూరుజిల్లాకు చెందిన వారుగా గుర్తించి వారిని అరెస్ట్ చేయడమైనది. ప్రధాన స్మగ్లర్లను అరెస్టు చేయడానికి దర్యాప్తు కొనసాగుతోంది. పట్టుబడిన మొత్తం పట్టుబడిన 72 ఎర్రచందం దుంగల విలువ సుమారు 1.65కోట్లుగా ఉంటుందని అంచనా. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన తిరుపతి టాస్క్ ఫోర్సు సిబ్బందిని టాస్క్‌ఫోర్సు హెడ్ సుబ్బారాయుడు అభినందించారు.

# ఇటు కేసులు-అటు కాసుల మత్తులో ఎక్సైజ్ శాఖ

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం దుకాణాల నియంత్రణ... అక్రమ మద్యం.. గొలుసుదుకాణాల కట్టడి చేయాల్సిన ఎక్సైజ్ శాఖాధికారుల అవకతవకలతో మద్యం ప్రియుల జేబులకు చిల్లు పడుతోంది. ప్రభుత్వం నిబంధనలకు తిలోధికాలిచ్చి మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు విచ్చల విడిగా విక్రయాలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. గూడూరు ఎక్సైజ్ పరిధిలోని దుకాణాలకు తోడు గొలుసు దుకాణాల వద్ద వీరి దండకాలు శృతి మించి పోయినట్లు విమర్శలు వస్తున్నాయి. అధికారులు కార్యాలయాల నుంచి బయటకు రాకుండా సిబ్బందిచే దండకాలు చేయించు కోవవడం జరుగుతన్నట్లు తెల్సింది. పర్యవేక్షణ చేస్తున్నట్లు అపుడప్పుడు కేసులు వాళ్లే(దుకాణదారులు) పంపిన వ్యక్తులపై కేసు నమోదు చేయడం తిరిగి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపడం జరగుతోంది. ఈ స్టేషన్ బెయిల్‌కు ఓ లెక్క నిర్ణయించి వసూలు చేసుకుంటూ జేబులు నింపుకుంటున్నారు. ప్రభుత్వం దృష్టిలో పని చేస్తున్నట్లు బూటకపు కేసులు నమోదు చేయడం వాటికీ స్టేషన్ బెయిల్ రూపంలో కాసులు దండుకొంటూ రెండు చేతులా సంపద సృష్టించుకొంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఎవరు ఏమి చేసుకున్నా తమకేమి వస్తుందన్నదే ఈ శాఖ అధికారులు సిబ్బంది తీరుగా ఉందన్న విమర్శలు వస్తున్నాయి. వీరి పనితీరుపై గుర్రుగా ఉన్నట్లు అధికార పార్టీ నాయకుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. పేద ప్రజలను పీల్చి పిప్పి చేస్తున్న మద్యం విక్రయాలపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టాల్సి ఉంది.



# ఐరాల ఎంపిడిఓ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్‌దే హవా

(మొదటిపేజీ తరువాయి)

స్థానికుడైన సీనియర్ అసిస్టెంట్‌పైసాలు ఇస్తేనే ఫైళ్ళు దులుపేదిపేరుకే ఎంపిడిఓ సూపర్‌డెంట్ లు పెత్తనం సీనియర్ అసిస్టెంట్‌దే..సీనియర్ అసిస్టెంట్‌కు ఎంపిడిఓ ఆఫీసు పై మంచి పట్టు ఆఫీసులో అధికారం చెలాయిస్తున్న సీనియర్ అసిస్టెంట్ సీనియర్ అసిస్టెంట్ మాట వినకుంటే సీరియస్ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ ఆధిపత్యంసమయపాలన పాటించని సీనియర్ అసిస్టెంట్‌కార్యాలయ సిబ్బందిపై వివక్షతఆఫీసులో ఆయనంటే హడల్‌టెక్నీకల్ అసిస్టెంట్లు, హోసింగ్ ఎఈ, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇరిగేషన్ ఎఈ, ఆర్‌డబ్ల్యు ఎస్‌ఎఈ, మండల సమాఖ్య ఏపిఎం, తదితరశాఖ అధికార్లు మండల పరిషత్ కార్యాలయానికి ఆంబందమే. ఈశాఖ అధికార్లు మండల ప్రజా అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో వారి సలహాలు, సూచనలు మేరకు విధులు నిర్వహించాల్సి ఉంది. అయితే మండల అభివృద్ధి కార్యాలయంలో విధులు నిర్వహించే సీనియర్ అసిస్టెంట్ కు మండల పరిషత్ కార్యాలయం పై మంచి పట్టు అవగాహన ఉంది. సీనియర్ అసిస్టెంట్ స్థానికులు కాబట్టి మండల అభివృద్ధి కార్యాలయంలో విధులు నిర్వహించే అధికార్లు,సిబ్బంపై పెత్తనం చేలాయిస్తున్నారని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివిధ రకాల బిల్లులు, జీతాలు, టిఏడిఎలు, ఎం బుక్ రికార్డ్లు, ఆడిట్ లు సీనియర్ అసిస్టెంట్ ద్వారానే జరగాల్సిఉంది. దీనిని ఆశ్రగా తీసుకున్న సీనియర్ అసిస్టెంట్ ప్రతి పనికి ఒకరేటు పెట్టి వసూళ్ళు చేస్తున్నారని కొందరు అధికార్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ అసిస్టెంట్‌కు పైసాలు ఇస్తేనే ఫైళ్ళు దులపతారని ఆరోపణలున్నాయి. అంతేకాకుండా మండల అభివృద్ధి కార్యాలయంలో సీనియర్ ఆసిస్టెంట్ గావిధులు నిర్వహిస్తున్న సుమారు 8 సంవత్సరాలు గా జూనియర్ అసిస్టెంట్ నుంచి సీనియర్ అసిస్టెంట్ వరకు విధులు నిర్వహించడం,స్థానిక బలం ఉపయోగించడం కారణంగా పేరుకే మండల అభివృద్ధి అధికారి, సూపర్ డెంట్ కానీ పెత్తనం చేలాయించడం మాత్రం సీనియర్ అసిస్టెంట్ అని భహిరంగా రహస్యమే. అలాగే సీనియర్ అసిస్టెంట్ విధులకు సమయ పాలన పాటించడంలేదని వారు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని తెలుస్తోంది. ఆడిగినవారిపై సీరీయాస్ అయ్యి వారిపై కక్షికట్టి పెత్తనం చేలాయించడం ఆనవాయితీగా మారిందని తెలిసిం. కార్యదర్శులు,అధికార్లు,సిబ్బంది పై వివక్షత పటిస్తున్నారని కొందరు అధికార్లు ఆవేదన వెళ్లబుచ్చారు. ఐరాల మండల అభివృద్ధి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ అంటేనే హడల్ ని కొందురు అధికార్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు అధికార్లు కు సిబ్బంకి సీనియర్ అసిస్టెంట్ తో ఆధిపత్య పోరు కొనసాగుతోం ని అధికార్లు ఆరోపిస్తున్నారు. కాంట్రాక్టర్లు,సబ్ కాంట్రక్టర్లు, వివి దగా అభివృద్ధి పనులు చేపట్టిన వారికి బిల్లులు పెట్టాలంటే ఒక్కొక్క పనికి ఒక్కరేటు వంతున వేలరూపాయలు మామూళ్లు ఇవ్వాల్సిందేనని ఇవ్వకుంటే ఎదో కొర్రీ పెట్టి ఫైళ్ళు పెండింగ్ పెట్టడం,తో కార్యాలయం చెప్పులు తిరిగేలా తిరిగిన ఫలితం లేదని తెలిసిం. అంతేకాకుండా కార్యాలయంలో రికార్డ్లు తారుమారు చేసి అవక తవకలు చేయడం వంటి పని తీరు సీనియర్ అసిస్టెంట్ కు దేవుడు ఇచ్చిన వరంగా మారిందని భాదితులు ఆరోపణలు చేస్తున్నారు. మరికొందరిని అధికార్లును, వివిధ రకాల పనులపై కార్యాలయానికి వచ్చిన ప్రజలకు సరైన సమాధానం మరిచి వినయ విధేయత లేకుండా సీనియర్ అసిస్టెంట్ అసభ్యకరంగా మాట్లాడి వారి మనోభావాలు దెబ్బతీస్తున్నట్లు ఆరోపణలున్నాయి. సీనియర్ అసిస్టెంట్ అక్రమ వసూళ్ళు , పలు అవక తవకల పై కొందరు స్థానికులు ఆంధ్రప్రదేశ్ ,రాష్ట్ర ముఖ్యమంత్రి, వారికి కేంద్ర రాష్ట్ర అవినీతి నిరోధకశాఖ, విజిలెన్స్ శాఖలకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు చేస్తున్నట్లుకొందరు అధికార్లు తెలిపారు. ఈఫిర్యాదులు పై అధికార్లు ఎటువంటి చర్యలు తీసుకొంటారో సీనియర్ అసిస్టెంట్ పనితీరు మార్చుకొంటారో లేదో వేసి చూడాల్సి ఉంది. కాబట్టి ఇప్పటికైనా ఐరాల మండల అభివృద్ధి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ పని తీరుపై సంభత జిల్లా ఉన్నత స్థాయి అధికారులు స్పశించి సమగ్రమైన విచారణ జరిపి పనితీరు మార్చుకొని అధికార్లుతో ,ప్రజలతోవినయ విధేయతతో నడుచుకొని పనితీరు మార్చుకునే విదంగా చర్యలు తీసుకోవాలని మండలంలోని పలువురు ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# అధ్వాన రహదారులు..ఎన్నాళ్లీ అవస్థలు..?

(మొదటిపేజీ తరువాయి)



రహదారి పొడవునా ఇదే పరిస్థితి ఉంది. మండలంలో ప్రత్యామ్నాయ రహదారుల పరిస్థితి వర్ణనాతీతంగా మారింది. పది నిమిషాల ప్రయాణానికి గంటకుపైగా పడుతోందని స్థానికులు వాపోతున్నారు. ఈ దుర్భర పరిస్థితికి గత వైయస్సార్సీపీ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమయితే కూటమి ప్రభుత్వం వచ్చాక కూడా అదే నిర్లక్ష్యం కనిపిస్తోం. కనీసం గుంతలు కూడా పూడ్చలేని దైన్య పరిస్థితి నెలకొం. రోడ్ల మరమ్మతులకు కోట్లరూపాయల నిధులు మంజూరయ్యాయని, పనులు ఊపందుకుంటాయన్న పాలకులు, అధికారుల మాటలు అమలు కాకపోవడంతో మండల ప్రజలు పెదవి విరుస్తున్నారు. వంతెన.. ప్రమాదపు అంచునచిట్టమూరు,వాకాడు తీర ప్రాంత గ్రామాల వారు రాక పోకలు సాగించే ప్రధాన రహదారిపై మల్లాం సమీపంలోని వంతెన పరిస్థితి ప్రమాదకరంగా తయారయ్యిం. సుమారు 50 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ వంతెనకు నిర్వహణ కొరవడడంతో శిలావస్థకు చేరుకుం. వాహనాలు వెళుతుంటే వంతెనపై ప్రకంపనలు వస్తున్నాయి. దీంతో వంతెన కూలిపోతుందేమోనని స్థానకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.14 తీరప్రాంత గ్రామాలకు ఈ వంతెన ఎంతో కీలకమైన.నిత్యం వందలాది వాహనాలు,వేలాది మంది ప్రజలు ఈ వంతెన మీదుగా రాకపోకలు సాగిస్తుంటారు. వంతెన అడుగు భాగంలో బీటలు వారి, ఇరువైపులా నిర్మించిన రక్షణ గోడలు శిధిలావస్థకు చేరుకున్నాయి.వంతెన పట్టుకోల్పోయి బీటలు వారుతున్నా సంబంధిత అధికారులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వంతెనకు ప్రమాదం జరిగినా, కుంగినా రాకపోకలు సాగించేందుకు ప్రత్యామ్నాయమార్గం లేక రెండు మండలాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాపోతున్నారు. వంతెనను పటిష్ఠ చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేస్తున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వంతెనకు ప్రమాదం జరగకుండా మరమ్మతులైన చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఖరీఫ్ ధాన్యాల సేకరణలో రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సవాళ్ళను అంచనా వేసేందుకు భారత ప్రభుత్వం ఏదైనా అధ్యయనం నిర్వహించిందా

## ఆంధ్రప్రదేశ్లో ధాన్యాల విలువ గొలుసును బలోపేతం చేయడానికి కేంద్ర సర్కార్ తీసుకున్న చర్యలు ఏంటి

## పై అంశాలకు సంబంధించిన వివరాలను కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ విభాగం శాఖను కోరిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



**చిత్తూరుప్రతినిధి, మేజర్‌న్యూస్:** ఖరీఫ్ ధాన్యాల సేకరణలో రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సవాళ్ళను అంచనా వేసేందుకు భారత ప్రభుత్వం ఏదైనా అధ్యయనం నిర్వహించిందా ఆంధ్రప్రదేశ్లో ధాన్యాల విలువ గొలుసును బలోపేతం చేయడానికి కేంద్ర సర్కార్ తీసుకున్న చర్యలుఏంటి, అన్న అంశాలకు సంబంధించిన వివరాలను కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ విభాగం శాఖను కోరినట్లు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. ఇందుకు కేంద్ర కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణీ విభాగం మంత్రిత్వశాఖ సానుకూలంగా స్పందించి, లిఖిత పూర్వక సమాధానమివ్వడం ఎన్డీఏ సర్కార్ చిత్తశుద్ధికి నిదర్శనమని ప్రశంసించారు. తక్షణం స్పందించిన భారత ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేసినట్లు చెప్పారు.చిత్తూరు పార్లమెంట్ శీతాకాల సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తున్నారు. అదేసమయంలో ఆంధ్రప్రదేశ్ హక్కులు, ప్రయోజనాల సాధన కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ, ఖరీఫ్ ధాన్యాల సేకరణ పరిమాణం, వాటివిలువ, ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ ధాన్యాల కోసం స్థాపించబడిన సేకరణ కేంద్రాల సంఖ్య గిడ్డంగుల సామర్థ్యం, వినియోగంతో సహా ఖరీఫ్ ధాన్యాల కోసం సృష్టించబడిన/ఉపయోగించిన నిల్వ మౌలిక సదుపాయాల వివరాలు, ఖరీఫ్ ధాన్యాల సేకరణలో రాష్ట్రాలు ఎదుర్కొంటున్న సవాళ్లను అంచనా వేయడానికి ప్రభుత్వం ఏదైనా అధ్యయనం నిర్వహించిందా, అయితే, దాని వివరాలు, ఈ సవాళ్లను పరిష్కరించడానికి, ఖరీఫ్ ధాన్యాల విలువ గొలుసును బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్‌ధాన్యాల సేకరణకు" సంబంధించిన ముఖ్యమైన అంశాలను లోక్‌సభ ముందుంచారు. ఆంధ్రప్రదేశ్ వికేంద్రీకృత సేకరణ డిసిపి రాష్ట్రాలకు అనుగుణంగా, ఆహార ధాన్యాల సంబంధిత సేకరణ కార్యకలాపాలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దాని నోడల్ ఏజెన్సీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారానిర్వహించబడతాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ ధాన్యాల కోసం ప్రస్తుతం ఉన్న మొత్తం ఆహార ధాన్యాల నిల్వ సామర్థ్యం 50.82 16.69 9.35, రాష్ట్ర సంస్థల 24.78గా ఉందని చెప్పారు. మిల్లెట్స్ సేకరణను పెంచడానికి ఆ విభాగం వివిధ విధానాలను, అవలంబించిందన్నారు. మార్గదర్శకాల పునర్విమర్శ, మిల్లెట్స్ పంపిణీ కాలం/షెల్ఫ్ లైఫ్‌ను మునుపటి 3 నెలల నుండి 6-10 నెలలకు పెంచారన్నారు.

## నేడు వ్యవసాయ కళాశాలలో కిసాన్ మేళా



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో గురువారం కిసాన్ మేళా కార్యక్రమానికి దక్షిణ మండలంలోని రైతులు, రైతు మహిళలు, గ్రామీణ యువకులు, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రతినిధులు హాజరుకావాలని యూనివర్శిటీ వీసీ డాక్టర్ శారద జయలక్ష్మీ పిలుపునిచ్చారు. ఆ మేరకు బుధవారం ఆమె విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. ఆమె మాట్లాడుతూ..ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం రాష్ట్రంలోని రైతులందరికీ అవసరమైన నూతన సాంకేతిక పరిజ్ఞానంతో సేవలను అందిస్తోందన్నారు. జీవన ఎరువులు, నూతన పంట వంగడాలు, పురుగుమందుల అవశేషాల విశ్లేషణ, అధిక పోషణలు కలిగిన వంగడాలు, విత్తనోత్పత్తి, వ్యవసాయ యాంత్రీకరణ వంటి అంశాలలో పరిశోధనలు చేసి విస్తరణ కేంద్రాల ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు సాంకేతిక పరిజ్ఞాణంని అందజేయడం జరుగుతుందని తెలిపారు. గురువారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానంలో జరిగే కిసాన్ మేళాకు తిరుపతి, అన్నమయ్య, చిత్తూరు, నెల్లూరు, వై.ఎస్.ఆర్.కడప జిల్లాల నుండి రైతులు, వ్యవసాయ అనుబంధ సంఘాలు, అధికారులను కిసాన్ మేళా కి వచ్చి ఇక్కడ నిర్వహించే వ్యవసాయ సాంకేతిక ప్రదర్శణను చూసి సభలో పాల్గొనాలని కోరారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఉప పరిశోధన డైరెక్టర్ డాక్టర్ సుమతి, ఎస్వీ అగ్రికల్చర్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ రెడ్డి శేఖర్, తిరుపతి, చిత్తూరు జిల్లాల వ్యవసాయ అధికారులు ప్రసాద్ రావు, మురళి పాల్గొన్నారు.

## 10 సంవత్సరాలుగా కెమిస్ట్రీ లెక్చరర్ లేని మోడల్ పాఠశాల

**బైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని కమ్మనపల్లి పంచాయతీలో ఉన్నటువంటి ప్రభుత్వ మోడల్ స్కూల్ మరియు కాలేజీ నందు 10 సంవత్సరాల నుండి కెమిస్ట్రీ లెక్చరర్ లేరు. గతంలో ప్రభుత్వం ఉన్నత ఆశయంతో ఏపీ మోడల్ స్కూల్ అనే పేరుతో ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు అన్ని సబ్జెక్టులలో విద్యార్థులు మంచి మార్కులు తెస్తున్న గాని, కెమిస్ట్రీలో మాత్రం మార్కులు తగ్గుతున్నాయని,ఫెయిల్ కూడా అవుతున్నారని,విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు. ఎన్నిసార్లు జిల్లాస్థాయి అధికారులకు విన్నవించుకున్న గాని ప్రయోజనం లేకపోయిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరీక్షల సమయంలో నైనా లెక్చరర్ ను పంపాలని వారు తెలియజేస్తున్నారు.



## గుండెపోటుతో ఉపాధ్యాయుడి మృతి

**బైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని బేలుపల్లి పంచాయతీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఆంగ్ల ఉపాధ్యాయుడుగా పని చేస్తున్నటువంటి ఎం గురునాథం గుండెపోటుతో బుధవారం మృతిచెందాడు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఈయన తన స్వగ్రామం పత్తికొండలో మరణించినట్లు మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు, బైరెడ్డిపల్లి మండల యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్,జిల్లా యుటిఎఫ్ కార్యదర్శి శశి, మండల యుటిఎఫ్ కార్యదర్శులు శ్రీనివాసులు,మోహన్, మండలానికి చెందిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, మృతి చెందిన ఉపాధ్యాయుడికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## పంచాయతీ ఆస్తుల పరిరక్షణకు మండల కమిటి ఏర్పాటు



**పెద్దపంజాణి,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు, పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ ,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జీవో నెంబర్ 188తో గ్రామపంచాయతీ స్థాయి ఆస్తుల పరిరక్షణ మండల స్థాయి కమిటీని ఏర్పాటు చేసినట్లు పెద్దపంజాణి ఎంపీడీవో బాలాజీ, డిప్యూటీ ఎంపీడీవో శారదా దేవి తెలిపారు. ఎంపీడీవో కన్వీనర్ గా, డిప్యూటీ ఎంపిడిఓ, తాసిల్దారు, మండల సర్వేయర్, ఎస్సై, ఏపీవో, ఎంజిఎన్ఆర్జిఎస్ వారు మండల స్థాయి కమిటీలో సభ్యులుగా ఉంటారన్నారు. గ్రామ పంచాయతీ స్థాయిలో గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి సిబ్బందితో గ్రామపంచాయతీ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.

## శ్యామసుందరపురంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**కోట, మేజర్ న్యూస్:** కోట పట్టణ పరిధిలోని శ్యామసుందరిపురంలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం వద్ద కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన ఎం వి రావు ఫౌండేషన్ 18వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నల్లపరెడ్డి జగన్మోహన్ సతీమణి లక్ష్మీ కవితమ్మ, వారి కుమార్తె గీతికా రెడ్డిలు ప్రారంభించారు.



శ్యామసుందరిపురం గ్రామంలో ఉన్న ప్రజలకు రమేష్ ఐ కేర్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ వి రమేష్ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి వారిలో ఉన్న దృష్టిలోపాలను గుర్తించారు. కంటిలో శుక్లాలు ఉన్న వారిని గుర్తించి నెల్లూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో సస్త్ర చికిత్స నిమిత్తం నెల్లూరుకి తరలించారు.కంటిలో దృష్టిలోపం ఉన్న వారిని గుర్తించి వారికి సగం సబ్సిడీతో కంటి అద్దాలను ఇచ్చేలా ఎం.వి. రావు ఫౌండేషన్ నిర్వాహకులు లీలా మోహన్ కృష్ణ సిఫారసు చేశారు. అదేవిధంగా దృష్టి సమస్యలతో బాధపడే వారికి ఉచితంగా కంటి మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎం విజయలక్ష్మి,వారి సిబ్బంది, శ్రీ శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయ నిర్వాహకులు శరవణ, బాలు గ్రామ ప్రజలు శ్రీ ఆంజనేయ స్వామి భక్తులు పాల్గొన్నారు.

# ఫీజు రీయంబర్స్‌మెంట్ విడుదల

**- మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి టీఎన్ఎస్ఎఫ్ పలాభిషేకం**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థుల ఉన్నత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం రూ.1200 కోట్ల ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేసింది. ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదలపై హర్షం వ్యక్తం చేస్తూ డిఎన్ఎస్ఎఫ్ నాయకులు ఆర్కే నాయుడు ఆధ్వర్యంలో బుధవారం ఎస్వీయూ పరిపాలన భవనం వద్ద మంత్రి నారా లోకేష్ చిత్రపటానికి విద్యార్థిలతో కలిసి పలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆర్కే నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో ఉన్నత విద్య చదువుతున్న విద్యార్థులకు సమయానికి స్కాలర్‌షిప్పులు, ఫీజు రియంబర్స్‌మెంట్ అందక మధ్యలోనే చదువులు మానేసిన పరిస్థితులు ఉన్నాయని, కానీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా విద్యార్థులకు ఫీజులు చెల్లిస్తున్నారని తెలిపారు. అందులో భాగంగానే రూ.1200 కోట్ల రూపాయలను నేరుగా విద్యార్థుల పేర మీద కళాశాలల యాజమాన్య ఖాతాలకు రాష్ట్ర ప్రభుత్వం జమ చేసిందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వ పాలనలో విద్యార్థులు సంతోషంగా విద్యాభ్యాసం చేస్తున్నారని, ప్రతిపక్ష పార్టీలు చెబుతున్న అబద్ధాలను విద్యార్థులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. విద్యార్థి సంఘాలకు మంత్రి నారా లోకేష్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు సుబ్రహ్మణ్యం, నాగేంద్ర, శ్రీరామ్, ప్రకాష్, రూపేష్, పెద్దయ్య, భూషణ్, పూర్ణచంద్ర, వంశీ, చక్రి, రాజు రవి, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం విజయవంతం చేయండి : ఎంఈఓ వేములు, మల్లికార్జున రావు



**తడ, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్యారెంటెడ్ ఫండమెంటల్ లీటరసీ అండ్ న్యూమరసి ని విజయవంతం చేయాలని తడ ఎంఈఓ వేములు, మల్లికార్జునరావు కోరారు. జి ఎఫ్ ఎల్ ఎన్ అంటే 1నుండి 5వ తరగతి వరకు చదువుచున్న విద్యార్థులందరు 1,2 తరగతులు, 3,4,5 రెండు విభాగాలుగా ప్రత్యేక టైం టేబుల్ తో 75 రోజులు ప్రోగ్రాం గా జరుగుతోంది అయితే ఈ కార్యక్రమం మార్చి వరకు పొడిగించడం అయింది. ఈ కార్యక్రమం చివరిలో ఎండ్లైన్ పరీక్ష అనేది నిర్వహించబడుతుంది. కాబట్టి ఈ లోపుగా గ్యారెంటీగా అందరూ చదవడం రాయడం తప్పక రావాలి అందులోను తెలుగు గణితము, ఇంగ్లీషు నందు మూడు లెవెల్స్ అయినా స్ట్రీమ్, మౌంటెన్, స్కై గా విద్యార్థుల యొక్క సామర్థ్యాలను బేస్ లైన్ టెస్ట్ లో నిర్వహించడం జరిగింది. ఆ టెస్ట్ నందు స్ట్రీమ్ లెవెల్ లో ఉన్న వారిని మౌంటెన్ లెవెల్ లో తీసుకురావాలి మౌంటెన్ లెవెల్ లో ఉన్న వాళ్ళని స్కై లెవెల్ లో తీసుకొని రావాలి. ప్రతి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ మిత్రులు అంకితభావంతో కృషిచేసి ఈ కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## రైస్ మిల్ యాజమాన్యంతో ఏఎంసి చైర్మన్ ఆకుతోట రమేష్ భేటీ



**తడ, మేజర్ న్యూస్:** 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన రూ.2.60 కోట్ల లక్ష్య సాధనపై రైస్మిల్ యాజమాన్యం సహకరించాలని ఏఎంసీ ఆధ్వర్యంలో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా తడ, సూళ్లూరుపేట, దొరవారిసత్రం మండలాలకు చెందిన రైస్ మిల్ యజమానులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రైస్ మిల్లులకు సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో లక్ష్య సాధనపై సమగ్రంగా చర్చించారు. ఇప్పటివరకు రూ.90.97 లక్షలు వసూలై 34.99 శాతం లక్ష్యం సాధించినట్లు అధికారులు వెల్లడించారు. మిగిలిన లక్ష్యాన్ని నిర్ణీత గడువులోపు పూర్తి చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్ మాట్లాడుతూ, మార్కెట్ ఫీజు చెల్లింపుల్లో ఎక్కడా లోపాలు లేకుండా, జాగ్రత్తలు తీసుకోవాలని రైస్ మిల్ యజమానులకు సూచించారు. లక్ష్య సాధనలో అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు అందుకు రైస్ మిల్ యాజమాన్యం సానుకూలంగా స్పందించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, తిరుపతి విజిలెన్స్ టీమ్ సభ్యుడు జి.ఎస్. ప్రసాద్, ఏఎంసీ గ్రేడ్-బి రామమ్మ, గ్రేడ్-3 కె. కృష్ణ ప్రసాద్, రైస్ మిల్ యాజమాన్య పాల్గొన్నారు.

## హార్ట్ ఫుల్ నెస్ ఫెడరేషన్ తరగతులు

**పాకాల,మేజర్ న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురు పాకాల తిరుపతి జిల్లా నందు గత మూడు రోజుల నుండి కళాశాల ఎన్.ఎస్.ఎస్, తిరుపతి రామచంద్ర మిషన్ వారి ఆధ్వర్యంలో ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు రాబోయే పరీక్షల ఒత్తిడిని తట్టుకునేందుకు ప్రిన్సిపాల్ వి. ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో రామచంద్ర మిషన్ నుండి శిక్షకులు హరికృష్ణ, కృష్ణకుమారి ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ శిక్షణా తరగతుల భాగంగా మొదటి రోజు రిలాక్స్ అగుట, చైతన్య విస్తరణ గురించి, రెండవ రోజు నిర్మూ లీకరణ గురించి, మూడవరోజు అంతరాత్మతో అనుసంధానం గురించి వివరంగా విపులీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ ,విద్యార్థులు పాల్గొన్నారు.



## 2029కి జగన్‌ను సీఎం చేయాలి - మాజీ ఎమ్మెల్యే



**పలమనేరు, మేజర్ న్యూస్:** పట్టణ సమీపంలోని వీటీఎస్ కళ్యాణ మండపం వద్ద బుధవారం పలమనేరు వైయస్సార్సీపి రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశం మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే, తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ మాట్లాడుతూ... 20 29 లక్ష్యంగా జగన్ సీఎం చేయాలన్నదే తమ లక్ష్మన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. గతంలో కార్యకర్తలను సరిగా పట్టించుకోవడం లేదన్నారు. 20 29లో జగన్ సీఎం అవుతానే కార్యకర్తలకే పెద్దపీట అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినా హామీలను విస్మరించిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ఏదైనా మాట్లాడితే జైలుకు పంపడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వంపై ఇప్పటికే ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందన్నారు. వైఎస్ఆర్సిపి కార్యకర్తలు ఎవరు అధైర్య పడవలసిన అవసరం లేదన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. స్థానిక సంస్థ ఎన్నికల్లో వైసీపీ జెండా రెపరెపలాడాలన్నారు. మహిళలకు 1500 ఇస్తామని చెప్పిన హామీని ఇంతవరకు అమలు చేయలేదన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందన్నారు. మాజీ మంత్రి అంబాటి రాంబాబు ఇంటిలో ఉన్న వస్తువులను ధ్వంసం చేయడంతో పాటు ఆయన పైనే కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. దాడికి పాల్పడిన వారిపై చిన్న కేసులు నమోదు చేశారన్నారు. వీటన్నిటికీ వడ్డీ చెల్లించే రోజు వస్తుందన్నారు. రైతులపై ఇప్పటికే 74వేలు అప్పు ఉందన్నారు. ఈ కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేయాలన్నారు. అనంతరం మాజీ టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ.... కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదంలో కోర్టు చెప్పిన వినకుండా లడ్డు కల్తీలపై రాజకీయం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ రెడ్డప్ప, వెంకటరెడ్డి యాదవ్, కేశవులు, కృష్ణమూర్తి రెడ్డి, నాగరాజ్, శ్రీనివాసులు రెడ్డి, హేమంత్ కుమార్ రెడ్డి, బాలాజీ నాయుడు, ఎస్ కే ఎస్ జాఫర్, చెంగారెడ్డి, ప్రహల్లాద, రఘునాథ్, శ్రీరాములు రెడ్డి, చలపతి రెడ్డి, గిరి రాజారెడ్డి, భాస్కర్ రెడ్డి, నరేష్, రవి, విశ్వనాథరెడ్డి, నాగరాజ్, శ్యామ్, రాజారెడ్డి, రంగనాథ్, మండే సుధా, వీరభద్ర, యువరాజ్, ముజ్జు, వైసిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భగవద్గీత పారాయణం ప్రవచనంలో చిన్నారి ప్రవాసీని



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవంల్లో భాగంగా, ధూర్జటి కళా ప్రాంగనంలో ప్రత్యేక భగవద్గీత, శివ రుద్ర పారాయణం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో, శ్రీకాళహస్తి కీ చెందిన చిన్నారి ఏం. ప్రవాసిని భగవద్గీతలో శ్లోకాలను పఠించి, వాటి అర్థాలను ఆంగ్లంలో అందంగా వివరించారు, ఇది ప్రేక్షకులను భక్తితో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం తర్వాత, ఆలయ అధికారుల తరపున శ్రీకాళహస్తి ట్రస్ట్ బోర్డు సభ్యుడు దండు రాఘవయ్య ఆ చిన్నారికి బహుమతి, జ్ఞాపిక, సర్టిఫికెట్, ప్రసాదాన్ని అందజేశారు. పిల్లలలో ఆధ్యాత్మిక అభ్యాసాన్ని మన సనాతన ధర్మాన్ని ప్రోత్సహించినందుకు ప్రశంసించారు.

# శ్యామలకు డాక్టరేట్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పద్మావతి మహిళా వర్సిటీ ఫార్మసీ విభాగం పరిశోధన విద్యార్థిని పిఎన్ఎస్ శ్యామలకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొ.కే అనురాధ ఒక ప్రకటనలో తెలిపారు. ఈమె ఆచార్య ఎ.శ్రీదేవి మార్గదర్శకత్వంలో 'క్యూబి.డి బేస్డ్ స్టెబిలిటి ఇండికేటింగ్ మెథడ్ డెవలప్మెంట్, వాలిడేషన్, అండ్ అప్లికేషన్ టు డీగ్రడేషన్ కైనెటిక్స్ ఆఫ్ సెలెక్టెడ్ డ్రగ్స్' అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించారు. ఈ పరిశోధనలో కాన్సర్ ఔషధాల నాణ్యత నియంత్రణ, స్థిరత్వ అధ్యయనాల్లో, ఔషధ పరిశ్రమకు ప్రయోజనకరంగా ఉన్నాయి. ఇందుకు గాను ఆమెకు డాక్టరేట్ అందజేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా శ్యామలకు వర్సిటీ అధికారులు, పరిశోధన విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు అభినందించారు.

# మాజీ డిప్యూటీ సీఎం నివాళి



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం మండలం ధర్మా చెరువు గ్రామానికి చెందిన తుంబూరు సుబ్రహ్మణ్యం మృతికి మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి నివాళులర్పించారు. బుధవారం మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి ధర్మా చెరువు గ్రామానికి చేరుకుని సుబ్రహ్మణ్యం మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబీకులను ఓదార్చారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు చలం పాల్యం సుకుమార్, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ





**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని చెక్కునత్తం పంచాయతీ, చెక్కునత్తం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న లక్ష్మమ్మ, రాజప్పలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి స్థానిక టిడిపి నాయకులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చెక్కునత్తం మణి మాట్లాడుతూ పేద ప్రజలకు అత్యవసర వైద్య సహాయం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అవసరమైన వారికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. క్లస్టర్ ఇంచార్జి శ్రీనివాసులు, మండలం యువత అధ్యక్షులు కనకరాజు, యూనిట్ ఇంచార్జి శివకుమార్, పార్టీ అధ్యక్షులు బీరప్ప మాట్లాడుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరేలా పార్టీ శ్రద్ధగా పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జిలు వినోద్, రాము, వెంకటాచలం, తిమ్మప్ప, ధనప్ప, సుబ్రమణి, మాదేశ్, పళని, రామస్వామి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు ప్రభుత్వం అందించిన సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.

# బిసి గురుకుల్లోఅడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోండి

**గూడూరు, మేజర్‌న్యూస్:** మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో చేరే విద్యార్థులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అంజనమ్మ తెలిపారు. ఐదో తరగతి మరియు బ్యాక్ లాగ్ అడ్మిషన్లు (6,7,8,9 తరగతులు)కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేసిందన్నారు.వచ్చే నెల నాలుగో తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని, ఐదవ తరగతిలో చేరేందుకు ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 12న జరుగుతుందని తెలిపారు. బ్యాక్ లాగ్ వారికి అదే నెల 19వ తేదీన పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ అంజనమ్మ వివరించారు.

# అదుపు తప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లిన ట్రాక్టర్

**తడ, మేజర్‌న్యూస్:** మండలంలో నిప్పో ఫ్యాక్టరీ ఎదురుగా జాతీయ రహదారిపై బుధవారం ప్రమాదం చోటుచేసుకుంది. సూళ్లూరుపేట నుండి చెన్నై వైపు వెళ్తున్న ఓ ట్రాక్టర్ కట్టెలు అధిక లోడుతో అతివేగంగా ప్రయాణిస్తుండగా డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో డివైడర్‌పైకి ఎక్కింది. ప్రమాదం జరిగిన సమయంలో రహదారిపై ఇతర వాహనాలు తక్కువగా ఉండటంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఘటనతో కొంతసేపు రహదారిపై వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న ఎస్సై కొండపనాయుడు, తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ను పునరుద్ధరించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# రైల్వేల్లో పర్యావరణ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యల వివరాలు తెలుపండి

**– రైల్వే ట్రాక్‌ల వెంట, స్టేషన్ల పరిసరాలలో పేరుకుపోతున్న చెత్త గురించి పార్లమెంటులో ప్రశ్నించిన తిరుపతి ఎంపీ గురుమూర్తి**



**తిరుపతి రెవెన్యూ,మేజర్ న్యూస్:** రైల్వేల్లో పెరుగుతున్న ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యపై తిరుపతి లోక్‌సభ సభ్యులు మద్దిల గురుమూర్తి బుధవారం పార్లమెంటులో ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ నిషేధం అమల్లో ఉన్నప్పటికీ రైల్వే ట్రాక్‌ల వెంట, స్టేషన్ల పరిసరాల్లో ప్లాస్టిక్ బాటిళ్లు, ఆహార ప్యాకెట్లు తదితర వ్యర్థాలు వేస్తున్న పరిస్థితిని ఆయన ప్రస్తావించారు. రైళ్లలో డస్ట్‌బిన్లు ఏర్పాటు చేసినప్పటికీ ఈ సమస్య ఎందుకు కొనసాగుతోందని, వ్యర్థాల సేకరణ, వర్గీకరణ, రీసైక్లింగ్ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ప్లాస్టిక్ చెత్తను ట్రాక్‌లపై వేయకుండా పర్యవేక్షణ వ్యవస్థ, జరిమానా విధానం ఉందా అనే అంశాలపై వివరాలు కోరారు. ఈ ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ సమాధానమిస్తూ రైల్వేల్లో వ్యర్థాల నిర్వహణకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. రైళ్లలో సేకరించిన చెత్తను మార్గమధ్యంలో గుర్తించిన స్టేషన్లలో శాస్త్రీయ పద్ధతిలో నిర్వహిస్తున్నామని చెప్పారు. రైళ్లలో పనిచేసే హౌస్‌కీపింగ్ సిబ్బందికి ట్రాక్‌లపై చెత్త వేయరాదని కఠిన ఆదేశాలు జారీ చేశామని, ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ట్రాక్‌ల వెంట రాగ్ పికింగ్ ద్వారా నిరంతర శుభ్రత నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రయాణికుల్లో అవగాహన పెంచేందుకు నిరంతరం ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, డివిజనల్, జోనల్, హెడ్‌క్వార్టర్ స్థాయిలో రెగ్యులర్, ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. స్వచ్ఛ భారత్ అభియాన్ కింద ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా ప్రయాణికుల కోచ్‌లలో బయో టాయిలెట్ల ఏర్పాటు ద్వారా ట్రాక్‌లపై మానవ వ్యర్థాల ప్రత్యక్ష విడుదలను పూర్తిగా నిలిపివేశామని వెల్లడించారు. 2004 నుండి 2014 వరకు 9,587 బయో టాయిలెట్లు ఏర్పాటు చేయగా, 2014 నుండి ఇప్పటివరకు 3,61,572 బయో టాయిలెట్లు ఏర్పాటు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.

# భూముల పరిహారం కోసం రైతుల ధర్నా



**గూడూరు, మేజర్‌న్యూస్:** క్రిస్ సిటీ భూములకు పరిహారం ఇవ్వాలని కోరుతూ గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వాసితులు ధన్నా నిర్వహించారు. బుధవారం తమ్మిన పట్నం, కొత్తపట్నం గ్రామాల రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ రెవెన్యూ గ్రామాల పరిధిలో దాదాపు 987 ఎకరాల భూములు క్రిస్ సిటీ కోసం మొదటి విడతగా భూమి సేకరణకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అయితే ఈ భూములకు పరిహారం ఇవ్వకుండానే అధికారులచే ఒత్తిడి తీసుకు వచ్చి భూములను క్రిస్ సిటీ డెవలపర్‌కు అప్పగించినట్లు తెలిపారు. ఈ భూములకు ఇప్పటి వరకు 643 ఎకరాలకు మ్మ?తరమే పరిహారం ఇచ్చారని కాలయాపన చూస్తూ వస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు యువత అధికార ప్రతినిధి తమ్మినపట్నం కోదండరామస్వామి ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 40 శాతం మంది రైతులకు మాత్రమే పరిహారం అందించారని తెలిపారు. క్రిస్ సిటీలో మిగిలిన 60 శాతం మంది రైతులకు పరిహారం ఇవ్వలేదని అన్నారు. ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ చొరవతో ఎకరాకు లక్షా ఇరవై వేలు ఉన్న నష్ట పరిహారాన్ని ఎనిమిది లక్షల రూపాయలు పెంచిన ఘనత సీఎం చంద్రబాబుకు దక్కుతుందని అన్నారు. అనంతరం ఏవో శిరీషకు వినతిపత్రం అందజేశారు. కొన్ని సాంకేతికి సమస్యల కారణంగా పరిహారం పంపిణీ ఆలస్యమైందని త్వరలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని కార్యాలయ వర్గాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరగలి మాజీ సర్పంచ్ ముగా శంకరయ్య, మత్స్యకార సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తాని రామయ్య, కొత్తపట్నం చంగల్ రావు, కోట మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు మురళి, కోటయ్య, శ్రీకాంత్, సుబ్రహ్మణ్యం, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీపాద కూలీలకు టీషర్ట్స్, మెడిసిన్స్ వితరణ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా శ్రీకాళహస్తి దేవస్థానంనకు సుమారు రూ.5 లక్షల విలువ అయిన మెడిసిన్స్, టీ షర్ట్ లను సాగర్ సిమెంట్ యాజమాన్యం రాఘవేంద్ర డీలర్స్ అధినేత రమేష్, సురేష్ అందజేశారు. ఆలయ ఈవో సమక్షంలో దాతలు టీ షర్ట్ ల మెడిసిన్స్ దేవస్థానం అధికారులకు అందజేశారు. శ్రీకాళహస్తీశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారి సేవలో తరించే శ్రీపాద కూలీలకు, నిరంతర సేవకుల కోసం 300 టీషర్టు పంచే లను, మహాశివరాత్రికి విచ్చేసి భక్తుల కోసం అవసరమైన వివిధ రకాల మందులను సాగర్ సిమెంట్ ఆనంద్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి అందజేశారు. ఆలయంలో ఈవో బాపిరెడ్డి సమక్షంలో ఆలయ అధికారులకు అందజేశారు. ప్రతి ఏడాది మహాశివరాత్రి ఉత్సవాలకు శ్రీపాద కూలీలకు టీ షర్టు పంచలు భక్తులకు యాజమాన్యం నుంచి అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జయచంద్ర నాయుడు, వెంకటేశ్వరరావు, సురేంద్రనాథ్, సుబ్రమణి, టిడిపి నాయకులు చెంచయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**: సర్పంచ్ కెలవి ఆర్ముగం**



**తడ, మేజర్ న్యూస్ :** తిరుమల వెంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో కల్తీ జరిగిందంటూ అసత్య ఆరోపణలు చేసి, స్వామివారి ప్రతిష్టను అలాగే కోట్లాది మంది భక్తుల మనోభావాలను చంద్రబాబు నాయుడు తీవ్రంగా దెబ్బతీశారని తడ సర్పంచ్ , మండల అధ్యక్షుడు కెలవి ఆర్ముగం విమర్శించారు. బుధవారం తడ పున్నమి రెస్టారెంట్ నందు పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కెలవి ఆర్ముగం మాట్లాడుతూ రాజకీయ ప్రయోజనాల కోసం దేవుడినీ, భక్తుల విశ్వాసాలనూ వాడుకోవడం చంద్రబాబు నాయుడు దుర్మార్గపు ఆలోచనలకు నిదర్శనమన్నారు. తిరుమల లడ్డూ ప్రసాదానికి వాడే నెయ్యిలో ఎలాంటి కల్తీ జరగలేదని దేశంలోనే ప్రతిష్టాత్మక సంస్థలైన లిఎన్ డి ఆర్ ఐ, ఎన్ డి డి బి ల్యాబ్‌లు స్పష్టంగా నిర్ధారించాయని తెలిపారు. అయినప్పటికీ, అబద్ధపు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, కూటమి నాయకులు ప్రయత్నించడం దురదృష్టకరమన్నారు. ఈ వ్యాఖ్యలతో ప్రజలతో పాటు కోట్లాది వెంకటేశ్వర స్వామి భక్తులు తీవ్రంగా చీదరించుకున్నారని అన్నారు. ప్రజల దృష్టిలో పూర్తిగా నమ్మకాన్ని కోల్పోయిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూటమి నాయకులు తన అబద్ధాలను నిజాలుగా చూపించేందుకు ఇంకా ఎన్ని కుట్రలు చేస్తున్నారో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇకనైనా వాస్తవాలను అంగీకరించి, ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అన్నారు. ఈ సమావేశంలో తడ కండ్రిక సర్పంచ్ శశి కుమార్, పూడి సర్పంచ్ పరమేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఆర్కే సుందర్ రెడ్డి, పూడి ఎక్స్ సర్పంచ్ మురుగన్, మునీశ్ రెడ్డి, జయ కుమార్, నందా రెడ్డి, రామాపురం సిహెచ్ సుధాకర్, రాజ్ కుమార్, శివ, మునస్వామి రెడ్డి,జెడి రాజు, గురు స్వామి, బి తిరుమల, బీవీ పాలెం ప్రకాష్,చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీనదయాళ్ వర్ధంతి



**కుప్పం, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్త, మహానేత పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా కుప్పంలోని బీజేపీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పుష్పమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కుప్పం బీజేపీ ఇంచార్జ్ తులసీనాథ్ మాట్లాడుతూ, పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ దేశానికి అందించిన అంత్యోదయ మరియు ఏకాత్మ మానవవాదం సిద్ధాంతాలు దేశ రాజకీయాలకు మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. సమాజంలోని చివరి వ్యక్తి అభివృద్ధే నిజమైన అభివృద్ధి అన్న ఆయన భావజాలాన్ని ప్రతి కార్యకర్త ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు ఇంద్రకుమార్, పలని అంజికుమార్, జగదీష్, వెంకటేష్ తదితరులు మాట్లాడుతూ, దీనదయాళ్ ఉపాధ్యాయ జీవితం యువతకు ఆదర్శమని కొనియాడారు. ఆయన త్యాగం, క్రమశిక్షణ, జాతీయతా భావం దేశ రాజకీయ చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సంకల్పించారు.

# కల్పవృక్ష వాహనంపై రాజమన్నార్ అలంకారంలో శ్రీనివాసుడి రాజసం



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగపురం శ్రీ కల్యాణవేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో నాలుగో రోజైన బుధవారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు రాజమన్నార్ అలంకారంలో దర్శమిచ్చారు. శ్రీవారు చిలుకతో కూడిన దండం, ఆవు దూడ, లక్ష్మీహారం, మకరకంఠి, స్వర్ణ యజ్ఞోపవీతం, కల్కితురాయి, సూర్యచంద్రులతో కూడిన కిరీటం, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు గజలక్ష్మి, మామిడి పిందుల హారం, కమల, లంబహస్తలతో భక్తులను కటాక్షించారు. ఉదయం 8 నుండి 9గంటల వరకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వాహనంముందు భక్తజన బృందాలు చెక్క భజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాలనడుమ వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు.

**కల్పవృక్ష వాహనం- ఐహికఫల ప్రాప్తి...** క్షీరసాగర మథనంలో విలువైన వస్తువులెన్నో ఉద్భవించాయి. వాటిలో కల్పవృక్షం ఒకటి. ఈచెట్టు నీడన చేరిన వారికి ఆకలిదప్పులుండవు. పూర్వజన్మస్మరణ కూడా కలుగుతుంది. ఇతర వృక్షాలు తాము కాచిన ఫలాలు మాత్రమే ప్రసాదిస్తాయి. అలాకాక కల్పవృక్షం కోరుకున్న ఫలాలన్నింటినీ ప్రసాదిస్తుంది. అటువంటి కల్పవృక్ష వాహనాన్ని అధిరోహించి నాలుగో రోజు ఉదయం తిరుమాడ వీధులలో భక్తులకు తనివితీరా దర్శనమిస్తాడు శ్రీనివాసుడు. కాగా సాయంత్రం 5 నుండి 6గంటల వరకు ఊంజల్‌సేవ వైభవంగా జరగనుంది. వాహనసేవలో





ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్ రమేష్, కంకణభట్టార్ బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధనశేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## నేడు శ్రీ కల్యాణ వేంకన్న గరుడసేవ

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజైన గురువారం రాత్రి విశేషమైన గరుడ వాహనసేవ అత్యంత వైభవంగా జరుగనుంది. రాత్రి 7 నుండి 9 గంటల వరకు తనకు ప్రీతిపాత్రమైన గరుడవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. శ్రీవారి గరుడసేవకు ఆలయం లో టీటీడీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఆలయంలో ప్రత్యేక పుష్ప, విద్యుత్ దీపాలంకరణలు పూర్తి చేశారు. భక్తులకు అన్న ప్రసాదాలు, తాగునీరు, పాలు, మజ్జిగ పంపిణీ చేయనున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విజిలెన్స్, పోలీస్ విభాగాల సమన్వయంతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా వాహనాల పార్కింగ్‌తో పాటు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

**శ్రీవారి లక్ష్మీకాసులహారం శోభాయాత్ర...** గరుడసేవలో స్వామివారికి అలంకరించేందుకు తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనం నుంచి గురువారం మధ్యాహ్నం 2 గంటలకు తిరుమల శ్రీవారి లక్ష్మీహారాన్ని ఊరేగింపుగా తీసుకు వెళతారు.

**ఆండాళ్ అమ్మవారి మాలల ఊరేగింపు...** అదేవిధంగా గురువారం ఉదయం 6.30 గంటలకు తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయం నుంచి ఆండాళ్ అమ్మవారి మాలల ఊరేగింపు ప్రారంభమవుతుంది. నగర వీధుల్లో ఊరేగింపుగా ఉదయం 11 గంటలకు శ్రీనివాసమంగాపురానికి చేరుకుంటాయి.

# వైభవంగా శ్రీకాళహస్తీశ్వరస్వామి ధ్వజారోహణం

## పులకించిన భక్త జనం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలకు రమ్మంటూ సకల దేవతా గణాలకు స్వాగతం పలుకుతూ బుధవారం సాయంత్రం కైలాస నాథుని ధ్వజారోహణం కార్యక్రమం వైభవంగా సాగింది. ముక్కంటి భక్తులు సమర్పించిన చీరలతో స్వామి ధ్వజస్తంభం వద్ద



ధ్వజం ఎగుర వేశారు. ధ్వజారోహణం పూర్తయిన తరువాత స్వర్ణముఖి నదీ జలాలతో త్రిశూలాన్ని శుద్ధి చేశారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలకు భక్తకన్నప్ప ధ్వజారోహణంతో అంకురార్పణ జరిగిన సంగతి తెలిసిందే. రెండవ రోజున



శ్రీకాళహస్తీశ్వరునికి ధ్వజారోహణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఇందులో భాగంగా స్వామి వారి గర్భాలయానికి ముందు భాగాన ఉన్న ధ్వజస్తంభం వద్ద గంగాభవానీ సమేత పరమశివుడు, జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారి ఉత్సవమూర్తులను ఉంచారు. ఈ ఉత్సవ మూర్తులను దివ్యాభరణాలతో అలంకరించారు. ఆలయ పురోహితులు, అధికారులు శాస్త్రోక్తంగా ధ్వజారోహణానికి పూజాద్రవ్యాలను అందజేశారు. ఇక ధ్వజారోహణానికి అవసరమైన పూజాసామాగ్రిని, సారెను ఉభయదారులు అందజేశారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్ఛరణలమధ్య స్వామి, అమ్మవార్లకు వివిధరకాల పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ధ్వజారోహణం తిలకించడానికి విశేష సంఖ్యలో భక్తులు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు కొట్టే సాయిప్రసాద్, ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి, మండలి సభ్యులు, ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి, బొజ్జల బృందమ్మ, ఆలయ డిప్యూటీ ఈఓ ఎన్ఆర్ కృష్ణారెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.





## వెండి అంబారీలపై ఆది దంపతుల పురవిహారం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీజ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారు వెండి అంబారీలపై పురవిహారం చేశారు. బుధవారం పంచమూర్తులతో కలసి నలుగుమాడా వీధుల్లోకి అరుదెంచిన శివ పార్వతులకు భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించారు. బుధవారం శ్రీకాళహస్తీశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఉత్సవాలకు అంకురా ర్పణగా స్వామి వారి ద్వాజారోహనం నిర్వహించారు. కార్యక్రమంను పురస్క రించుకొని ఉదయం స్వామి అమ్మవార్లను వేడుకగా పురవిహారం నిర్వహించారు. కార్యక్రమంలో పాలకమండలి చైర్మన్ కొట్టె సాయి, సభ్యులు, ఈఓ బాపిరెడ్డి, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సర్వభూపాల వాహనంపై బకాసురవధ అలంకారంలో కల్యాణ వేంకన్న



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో నాల్గవ రోజైన బుధవారం రాత్రి అనంత తేజోమూర్తి అయిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు బకాసురవధ అలంకారంలో సర్వభూపాల వాహనంపై భక్తులకు అభయమిచ్చారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనం ముందు వృషభాలు, గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాలనడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది.

**సర్వభూపాల వాహనం – యశోప్రాప్తి**



సర్వభూపాల అంటే అందరు రాజులు అని అర్థం. వీరిలో దిక్పాలకులు కూడా చేరతారు. తూర్పుదిక్కుకు ఇంద్రుడు, ఆగ్నేయానికి అగ్ని, దక్షిణానికి యముడు, నైరుతికి నిర్‌ృతి, పశ్చిమానికి వరుణుడు, వాయువ్యానికి వాయువు, ఉత్తరానికి కుబేరుడు, ఈశాన్యానికి పరమేశ్వరుడు అష్టదిక్పాలకులుగా విరాజిల్లుతున్నారు. వాహనసేవలో టిటిడి జేఈఓ వి.వీరబ్రహ్మం, సివిఎస్వో మురళికృష్ణ, జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆలయ ప్రత్యేకాధికారి డా.టి.రవి, ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, కంకణభట్టర్ బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మునికుమార్, ధనశేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## వృద్ధాశ్రమంలో రోటరీచే అన్నదానం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని సాయి రామ్ చారిటీస్ వృద్ధాశ్రమంలో రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం పోచారెడ్డి ధనుంజయ రెడ్డి, సుమన్ కుమార్ రెడ్డి, దువ్వూరు రమణారెడ్డి, కసిరెడ్డి విజయ రాఘవరెడ్డిల జ్ఞాపకార్థం దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి దాతృత్వంతో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదే విధంగా ట్రస్ట్ నిర్వాహకులకు వంట సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రొటేరియన్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి, బండి ధనుంజయ రెడ్డి, నాసిన నాగులు, చోళవరం గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## యజమానుల సమక్షంలోనే భూములు రీ- సర్వే

**- మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్**



**కుప్పం,మేజర్ న్యూస్:**యజమానుల సమక్షంలోనే భూములు రీ- సర్వే చేయడం జరుగుతుందని మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ వెల్లడించారు. కుప్పం మండల పరిధిలోని చెక్కునత్తం పంచాయతీ,అడవి ములకలపల్లి గ్రామ రెవిన్యూ పరిధిలోని అడవిచేను గ్రామంలో జరుగుతున్న రి సర్వేను మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ రికార్డుల పున:పరిశీలన (రీ సర్వే) రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమంగా పేర్కొన్నారు. భూముల పరిమితులు, హక్కులు, హద్దులు సరిచూడటం, పొలాల్లో వాస్తవిక వివరాలను నమోదు చేయడం లక్ష్యంగా ఈ సర్వే కొనసాగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో కడ కమిటీ సభ్యులు రామచంద్ర, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి, మండల యువత అధ్యక్షులు కనకరాజు, స్థానిక నాయకులు రాము, రెవిన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## బలిజ భవనం నిర్మాణానికి స్థలం పరిశీలన

**- బలిజ కులస్తులు**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం బలిజ భవనం స్థలంలో శ్రీకాళహస్తి పట్టణం, గ్రామీణ ప్రాంతం బలిజలకు నాలుగు స్థంబాలవలే ముందుడి నాయకత్వం వహించే మన బలిజ కుల నాయకులు కోలా ఆనంద్ , అంజూరు తారక శ్రీనివాస్ ముత్యాల పార్థసారథి శెట్టిపల్లి సురేష్ స్థల పరిశీలన చేశారు. వాస్తు ప్రకారం ఎక్కడ ఏ కొలతలతో నిర్మాణం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంనకు విచ్చేసిన బలిజ పెద్దలు బలిజ యువ నాయకులతో చర్చించి ఏకగ్రీవ తీర్మానంతో చేశారు, బలిజ భవనం నిర్మించే కాంట్రాక్టర్ కు అడ్వాన్స్ చెక్కు చెల్లించుటకు ఆమోదం తెలిపారు. ఇందుకు బలిజ పెద్దలు, యువకులు తమ సమ్మతి తెలియజేస్తూ హర్ష ధ్వనాలు వెలుబుచ్చారు. ఈ కార్యక్రమంలో బలిజ నాయకులు ఉప్పు కిష్టయ్య, స్వర్ణ మూర్తి, శెట్టిపల్లి సురేష్, దుమ్ము రాయల్, కంట ఉదయ్ కుమార్, సిద్ధులు గారి ప్రసాద్, గరికిపాటి చంద్ర, సూరావారి సురేష్, తదితరులు పాల్గొన్నారు.



## కుప్పం వుడెన్ టాప్స్ (బొంగరం) కు జీఐ ట్యాగ్ కోసం దరఖాస్తు

**కుప్పం, మేజర్ న్యూస్:** మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ, మదనపల్లె లోని మిట్స్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ వారు కుప్పం వుడెన్ టాప్స్ కు భౌగోళిక సూచిక (జీఐ) ట్యాగ్ కోసం చెన్నై జీఐ రిజిస్ట్రీకి సమర్పించినట్లు యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. చిత్తూరు జిల్లా లోని కుప్పం మండలంలోని కంగుండి మరియు దాని చుట్టుపక్కల గ్రామాల ప్రాంతాలలో తరతరాలుగా ప్రసారం చేయబడిన పురాతన కళా నైపుణ్యాలు, స్థానికీకరించిన ముడి పదార్థాల ఎంపిక మరియు ఆచార తయారీ పద్ధతుల నిరంతర అభ్యాసం నుండి కుప్పం వుడెన్ టాప్స్ ఉద్భవించే ప్రత్యేకమైన ఉత్పత్తి అని ఆయన పేర్కొన్నారు. ఈ ఉత్పత్తి యొక్క ప్రత్యేక గుర్తింపును రక్షించడం మరియు ప్రోత్సహించడం వైపు ఒక ప్రధాన అడుగుగా, ఆంధ్రప్రదేశ్‌లోని కుప్పం హ్యాండిక్రాఫ్ట్ ఆర్టిసన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, చెన్నైలోని ఐపిఆర్ కార్యాలయంలోని భౌగోళిక సూచికల రిజిస్ట్రీకి జిఐ





దరఖాస్తును సమర్పించింది అని ఆయన అన్నారు. జిఐ రక్షణ ఉత్పత్తి పేరు దుర్వినియోగాన్ని నిరోధించడంలో, నిజమైన ఉత్పత్తిదారులకు న్యాయమైన రాబడిని నిర్ధారించడంలో మరియు కుప్పం వుడెన్ టాప్స్ మార్కెట్ విలువను పెంచడంలో సహాయపడుతుందని ఆయన అన్నారు. జిఐ అప్లికేషన్‌ను దాఖలు చేయడంలో కుప్పం హ్యాండిక్రాఫ్ట్ ఆర్టిసాన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ వారి సౌజన్యం తో ఈ అప్లికేషన్ ను దాఖలు చేసినట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ మిట్స్ ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఫెసిలిటేషన్ సెంటర్ మరియు మిట్స్ ఆర్ ఢ డి సెల్ యొక్క చురుకైన ప్రయత్నాలను మిట్స్ యూనివర్సిటీ వ్యవస్థాపక ఛాన్సలర్ డాక్టర్ ఎన్. విజయ భాస్కర్ చౌదరి అభినందించారు. ఈ కార్యక్రమం లో ప్రో ఛాన్సులేర్ యెన్. ద్వారకానాథ్, వైస్ ఛాన్సులేర్ డాక్టర్ సి. యువరాజ్, అడ్వైసెర్ (ఆర్ ఢడి) డాక్టర్ తులసిరామ్ నాయుడు, డీన్ – రీసెర్చ్ ఢ ఇన్నోవేషన్–డాక్టర్ రవీంద్రనాథ్ చెరుకూరి, అసోసియేట్ డీన్ (ఆర్ ఢడి) డాక్టర్ పి. శివయ్య, అధ్యాపక సభ్యులు పాల్గొన్నారు.

## నేడు జరిగే సమ్మెను విజయవంతం చేయాలని బైక్ ర్యాలీ

**గూడూరు, మేజర్‌న్యూస్:** కార్మికుల పమస్యలు పరిష్కారం కోసం ఫిబ్రవరి 12న జరుగునున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూద్విచక్ర వామన ర్యాలీ నిర్వహించారు. బుధవారం సి.ఐ.టి.యు, ఎ.ఐ.టి.యు.సి, ప్రజా సంఘాలు, వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి ప్రారంభించి ముత్యాల పేట, రాజా వీధి, మీదుగా ఆర్టీసీ ఎల్ఐసి మరియు వ్యాపార కూడళ్లు, వివేకానంద రోడ్డు, మార్కెట్ సెంటర్, తదితర ప్రాంతాల్లో విస్తృతంగా చేశారు.



కరపత్రాలు ప్రజలకు చేరవేస్తూ, ఆయా సెంటర్లలో నాయకులు మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్ లను, వెంటనే రద్దు చేయాలని, విశాఖ ఉక్కుతో సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. కనీస వేతనం రూ.26,000/- చెల్లించాలని, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన పథకం, వీఓఏ, తదితర స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు గూడూరు పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బివి రమణయ్య, పామంజి మణి, సి.పి.ఎం గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జి శశి కుమార్, సిఐటియు భవన నిర్మాణ సంఘ నాయకులు ఎస్. డి.రఫీ, ఎన్.సూర్య, మున్సిపల్ సంఘం నాయకులు దారా కోటేశ్వరరావు, డి ఆనంద్, జి. మణి, ఎం వెంకటరమణ, ఏ శాంతి వర్ధన్, బాలకృష్ణ, ఏ.ఐ.టి.యు.సి కార్యదర్శి కె. నారాయణ, బిల్డింగ్ వర్కర్స్ కార్యదర్శి మీరా, రసూల్, జాన్, సుధీర్, బి.చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.